

అత్యంత ప్రాధాన్యతతో సమాచార

హక్కు చట్టాన్ని అమలు చేయాలి

ప్రతి పౌరుడికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చు

2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 17, జూన్ 2026 16 పేజీలు



కాంగ్రెస్ పాలనలో అన్నీ స్కాంలే..

2లో

స్కీములు పక్కన పెట్టిండ్రు.. మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు...

తిమ్మా పూర్,ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ (8వ డివిజన్)లోని లక్ష్మీ నరసింహా గార్డెన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమా వేశం మాజీ ఎమ్మెల్యే రసమ యి బాలకిషన్ ఆధ్వర్యం లో,జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణా రావు అధ్యక్ష తన నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు (డిజి టల్), సర్‌పై అవగాహన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు,పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు హాజర య్యారు.





విద్యాలయాలా... వ్యాపార కేంద్రాలా..?

కొడిమ్యాల, ప్రభాతవార్త: విద్య అనేది సేవా రంగమా లేక లాభాల కోసం నడిచే వ్యాపారమా అనే ప్రశ్న నేడు కొడిమ్యాల మండల వ్యాప్తంగా తల్లిదండ్రుల మదిలో మెదులుతోంది. ఒకప్పుడు ఆచార్య దేవో భవ..అన్న సమాజం ఇప్పుడు ఫీజు చెల్లిస్తేనే విద్య.. అనే పరిస్థితిని ఎదుర్కొంటోంది. విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి ముందే మండలంలో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యాబోధన సాగిస్తున్నారు. ఈ నెలలో నూతన విద్యా సంవత్సరము ప్రారంభం అయిన నేపథ్యంలో మండలంలో ప్రైవేటు పాఠశాలల ప్రచార హోరు జోరందుకుని తమ పాఠశాలలో సకల సౌకర్యాలతో విద్య అందిస్తున్నామని ప్రచారాలు ముగించారు. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు..!

ప్రైవేటు పాఠశాలల దోపిడీపై పెరుగుతున్న ఆందోళన

అధిక ఫీజులు.. అర్హతలేని ఉపాధ్యాయులు..

ఆటస్థలాలు లేని బహుళ అంతస్తుల భవనాలు..

ప్రభుత్వ విద్యపై నమ్మకం తగ్గడానికి కారణాలివేనా..?



2లో

కాంగ్రెస్ పాలనలో అన్ని స్కాంలే..

స్కీములు పక్కన పెట్టిండ్రు..

మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు...

తిమ్మా పూర్,ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ (8వ డివిజన్)లోని లక్ష్మీ నరసిం హా గార్డెన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమా వేశం మాజీ ఎమ్మెల్యే రసమ యి బాలకిషన్ ఆధ్వర్యం లో,జిల్లా అధ్యక్షులు జి.వి రామకృష్ణా రావు అధ్యక్ష తన నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు (డిజి టల్),ఖిసర్ఖిపై అవగాహన సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు,పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడు తూ...మొలకెత్తిన వడ్లు కొనని మొఖం మనని మొలకెత్తనియ్య అంటండు. రేవంత్ పాలనలో సంక్షేమ పథకాలకు సంబంధించిన ఏ స్కీములు లేవు..అన్ని స్కాంలే..మనసు పెట్టీ పోరాడిన కార్యకర్తలు మా మానకొండూర్ కార్యకర్తలు. ఉద్యమ సమయంలో ప్రాణం పెట్టి పోరాడిన నియోజకవర్గం మానకొం డూర్.ఓటమి అంచున ఉన్నవాడే కేసులు పెడ తడు.ఎన్ని కేసులు పెడితే అంత గెలుపుకు దగ్గరగా వెళ్తున్నామని అర్థం. మొలకెత్తిన వడ్లు కొనే మొకం లేదు గానీ.. బీఆర్ ఎస్ ను మొలకెత్తకుండా చేస్తామని సీఎం అంటడు. కేసీఆర్ పాలనలో అన్ని స్కీములుంటే..రేవంత్ పాలనలో ఏ స్కీమ్ చూసినా స్కాంలే,స్కాం లేని స్కీము,డిపార్ట్మెంట్ లేదు. ఆఖరుకు చదువుకునే పిల్లలకు సంబంధించిన ప్రభుత్వ హాస్టల్లోఉప్పు, పప్పు,గుడ్ల మీద స్కాం స్కామ్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. పేదలు,రైతులు అంటే గిట్టని సీఎం రేవంత్ రెడ్డి అన్ని ధరలు పెంచి పేద సామాన్య ప్రజల నడ్డి విరు స్తున్నారు. రైతు సంక్షేమ పథకాలను పూర్తిగా మరిచి, రైతుబంధు,రైతు బీమా పథ కాలను ఎగ్గొట్టి, రైతులు పండించిన వరి పంటలను సకాలంలో కొనుగోలు చేయకపోగా, తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తు న్నారని,రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అం దించడంలో కాంగ్రెస్ ప్రభు త్వం విఫలమైందని విమ ర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలను కోటీశ్వరు లను చేస్తానన్న రేవంత్ రెడ్డి,30 నెలల రేవంత్ రెడ్డి పాలనలో కోటీశ్వరులేమో గానీ, ఎనుమాముల వారి నలుగురు తమ్ములు మాత్రం కోటీశ్వరులు అయ్యారు. 30లక్షల మంది విద్యా ర్థులకు రీయంబర్స్మెంట్ ఫీజు బకాయిలు రాక నానా ఇబ్బందులు పడుతున్నారు, వారి తల్లిదండ్రుల ఉసురు కాంగ్రెస్ కు తగులుద్ది అని శాపనార్థం పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డికి క్యాంపు ఆఫీసుల మీద, మెస్సీతో ఫుట్ బాల్ ఆడ టానికి,మహిళల అందాల పోటీలకు,మూసి సుందరీ కరణకు,ఏ రాష్ట్రంలో ఎన్ని కలు జరిగితే ఆ రాష్ట్రంలో యాడ్లు ఇచ్చుడు,మూటలు పంపుడుకు పైసలు ఉంటా యి. కానీ పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు పైసలు ఉండవా అంటూ నిలదీస్తూ ప్రశ్నించారు.

విద్యాలయాలా... వ్యాపార కేంద్రాలా..?

మొదటిపేజీ తరువాయి

ఫీజుల పేరిట భారీ భారం..

మొదట పాఠశాలల ప్రత్యేకతలు అని తల్లి దండ్రులను ఆకర్షించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, బస్సు ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, నోట్బుక్స్, షూస్, సాక్సులు, పెన్నులు... ఇలా విక్రయిస్తూ విచ్చల విడిగా దండుకు నేందుకు ఈ ఏడాది కూడా రంగం సిద్ధమవుతోంది. నాణ్యమైన విద్యను అందిస్తామని సాకుతో ప్రైవేటు పాఠ శాలలు నెలకొల్పుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. వ్యాపార దృక్పదమే తప్ప మరొకటి కనిపించడం లేదనే మాట నిరూపించబడుతుంది. విద్య లాభసాటి వ్యాపారంగా మారడంతో వివిధ రంగాలకు చెందిన వ్యాపారులు కూడా ఇటువైపు మొగ్గు చూపుతున్నా రు.

అర్హతలేని ఉపాధ్యాయులతో బోధన..?

ఇక బోధన విషయానికి వస్తే విద్యాబోధన చేసేది చాలా వరకు అర్హతలేని వారే. ఇంటర్, డిగ్రీలు చదివిన వారికే తక్కువ జీతాలు ఇచ్చి బట్టీపట్టే చదువులు చెప్పిస్తున్నట్లు ప్రచారం ఉంది. ప్రైవేటు పాఠశాలల వారు అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ అరకొర జీతాలతోనే సరిపెడుతున్నారు. చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే లక్షల్లో జీతాలు తీసుకునే ఉపా ధ్యాయులు కూడా వారి పిల్లలకు అర్హతలేని అరకొర జీతాలు తీసుకునే ఉపాధ్యాయులతోనే చదువులు చెప్పించడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడీ, డీఈడీ, టెట్, డీఎస్సీ వంటి అర్హతలు తప్పనిసరి. కానీ అనేక ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం ఇంటర్, డిగ్రీ చదివిన వారితోనే పదవ తరగతి వరకు విద్యార్థులకు బోధన కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. తక్కువ జీతాలతో ఉపాధ్యాయులను నియమించుకుని, తల్లిదండ్రుల నుంచి మాత్రం భారీ ఫీజులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పిల్లల భవిష్యత్తా... లేక బందిఖానాలా..?

చెట్టు నీడలో చదివినా చక్కని విద్య లభిస్తుంది, కానీ నాలుగు గోడల మధ్య బంధిస్తే కాదు అనే మాటలు తెలిసినా అనేక ప్రైవేటు పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు చాలా వరకు బహుళ అంతస్తుల్లోనే కొనసాగుతున్నాయి. ఆ గదులు చాలా వరకు ఇరుకుగానే ఉంటున్నాయి. ఒక్కొక్క తరగతిలో 40 మంది విద్యార్థులను కుక్కి కుక్కి కూర్చోబెడుతున్నారు. గాలి, వెలుతురు అంతంత మాత్రమే. అనుకోని పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే నివారణ చర్యలకు కూడా చాలా సమయం పట్టేంతగా వాతావరణం ఉంటుంది.



దేవుని మీద ప్రమాణం చేసి, మోసం చేసిన ఈ ఎగవేతల రేవంత్ రెడ్డిని నేను అన్నం దుకు మానకొండూర్ లో నా మీద కేసు పెట్టిండు. రైతును నిండా ముంచిన రేవంత్ రెడ్డి 19వేల కోట్ల రైతుబంధు ఎగ్గొట్టిండు. కానీ గత కెసిఆర్ పాలనలో రైతుబంధు,రైతు బీమా బీమా వంటి సంక్షేమ పథకాలు ఆగినవా అని నిల దీశారు. వ్యవసాయ రైతు లకు వరి బోనస్ అంతా బోగస్ అయ్యింది,24 గం టల కరెంట్ నుంచి 11 గంట లకు వచ్చింది. రైతు డిస్కం అనే భూతం రాబోతుంది, దీని పేరిట రైతుల ఉసురు పోసు కోబోతున్నడు మన సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో విసుకెత్తిన పేద, సామాన్య అన్ని వర్గాల ప్రజ ల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినాకా..నువ్వు ఎన్నివేల ఉద్యోగాలు ఇచ్చి నవ్ అడిగితే 16 వేలు ఇచ్చి నా అని చెప్పిండు. బయట నేమో 60వేలు అని చెప్పు న్నడు. అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బిఆర్ఎస్ హయంలో 23లక్షల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇచ్చింది. రెండున్నరేళ్లలో ఈ కాంగ్రెస్ రెండెకరాలకైనా నీళ్లు ఇచ్చిం దా, అబద్ధాల పునాదు లపైనే కాంగ్రెస్ బతుకు తోంది. ఇక నైనా తెలంగాణ ప్రజలు మేలుకొని రేపటి తరం బాగు కోసం బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. సర్ పై మాట్లాడుతూ.. 2002 లో ఓటు హక్కు ఉంటే ఫ్యామిలీ గ్రూపింగ్ చేస్తరు. ఓటు హక్కు లేకుంటే కొన్ని పత్రాలు అడుగుతరు. అన్ని రాజ కీయ పార్టీలకు సర్ పై అవకాశం కల్పించింది. కార్యకర్తలు బూత్ లెవెల్ ఆఫీసర్ వెంట వెళ్లి ఫాం నింపి ఇవ్వొచ్చు. ఎవరి ఓటు మిస్ కాకుండా చూడ డానికి మనకి ఇదొక అవకాశం అని పార్టీ శ్రేణులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు,పార్టీ ప్రధాన కార్య దర్శి జీవన్ రెడ్డి,ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు,స్థానిక కార్పొరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు ఎల్ రమణ, చల్ల హరి శంకర్,సర్దార్ రవీందర్ సింగ్, సింగిరెడ్డి స్వామి రెడ్డి,కేతిరెడ్డి దేవేం దర్ రెడ్డి,ఉల్లెంగల ఏకానం దం,రావుల రమేష్ తో పాటు రాష్ట్ర,జిల్లా నాయకు లు,ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులు, ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

ఆటలేని బాల్యం.. ఒత్తిడితో కూడిన విద్య

ఆడితేనే ఆరోగ్యం, పాడితేనే ఆనందం అంటారు. కానీ ప్రస్తుతం చాలా మంది విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పుస్తకాల మధ్యే గడుపుతున్నారు. బహుళ అంతస్తుల్లో పుస్తకాలతో కుస్తీలు పట్టే విద్యార్థులకు సరైన ఆట, పాటలు లేకపోవడంతో వారి మానసిక, శారీరక స్థితిపై ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా ప్రైవేటు పాఠశాలలకు సరైన ఆట స్థలాలే లేవు. ప్రైవేటు బడుల పిల్లలు ఆటపాటలకు ఆమడ దూరంలో ఉంటున్నారు. దీంతో వారు పుస్తకాలకే పరిమితం అవుతున్నారు తప్ప మానసిక ఎదుగుదలతో కూడిన చదువులు అందడం లేదు ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలు, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి దూరమవుతున్నాయి. దీంతో మార్కుల యంత్రాలుగా మారుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు కూడా ప్రైవేటు బడుల్లోనే..!

ఇక్కడే అసలు చర్చ మొదలవుతోంది. ప్రభుత్వ విద్యను ప్రజల్లో ప్రోత్సహించాల్సిన ఉపాధ్యాయులే తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తే, సాధారణ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై ఎలా నమ్మకం పెంచుకుంటారు..? అనే ప్రశ్న సామాన్యుల్లో వినిపిస్తోంది. ఎంఏ బిఇడి, డిఇడి వంటి ఉపాధ్యాయ విద్యను అభ్యసించి వేలాది మందితో పోటీ పడి పరీక్షల్లో ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సంపాదించి నేడు లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వారి పిల్లలు కూడా ప్రైవేటు బడుల్లోనే చదువుతున్నారు. ప్రజల సొమ్ముతో చెల్లించిన పన్నులతో జీతాలు తీసుకునే ఉపాధ్యాయులు ఆ సొమ్మును ప్రైవేటు బడుల్లో వెచ్చిస్తున్నారు. తమ పిల్లలకు ప్రైవేటు విద్య... మా పిల్లలకు ప్రభుత్వ విద్యా..? అంటూ పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేది ఎప్పుడు..?

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ విద్య వంటి అనేక మార్పులు వచ్చినప్పటికీ ప్రజల్లో ఇంకా పూర్తి స్థాయి నమ్మకం ఏర్పడలేదు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే అధికారులే, ఉపాధ్యాయులే ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం చూపకపోవడమేనని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు తొలి అడుగు వేయాల్సిన ఉపాధ్యాయులే ప్రైవేటు బడులపై మక్కువ చూపుతుంటే ప్రభుత్వ విద్య ఎలా బలోపేతం అవుతుందంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయులతో పాటు పలు శాఖల్లో అధికారులు, ఉద్యోగుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన నాడే సామాన్య ప్రజలకు ప్రభుత్వ బడులపై నమ్మకం పెరిగే అవకాశం ఉందని విద్యావేత్తలు అంటున్నారు.



అత్యంత ప్రాధాన్యతతో సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి

ప్రతి పౌరుడికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చు

పెద్దపల్లి, ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ), పెద్దపల్లిలో జిల్లా అధికారులకు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, కొప్పుల వెంకటరెడ్డి, డిసిపి రాంరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,లి సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును సెక్షన్3 కల్పిస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని తెలిపారు. సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చు ఎంత అనేది ప్రజా సమాచార అధికారులు ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 30 రోజుల్లో సమాచారం అందకపోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమాచారం ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తుదారునికి నష్టం సంభవిస్తే పరిహారం కోరే అవకాశం కూడా చట్టంలో ఉందని వివరించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీలేట్ అథారిటీ, రెండో అప్పీలేట్ అథారిటీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్2లో నిర్వచనాలు, సెక్షన్3లో సమాచార హక్కు, సెక్షన్4లో స్వచ్ఛంద సమాచార ప్రకటన, సెక్షన్5లో పీఐఓల నియామకం, సెక్షన్6లో దరఖాస్తు విధానం, సెక్షన్ 7లో సమాచారాన్ని అందించే విధానం, సెక్షన్8లో మినహాయింపు సమాచారం, సెక్షన్9లో కాపీరైట్ పరిరక్షణ, సెక్షన్10లో సమాచార విభజన, సెక్షన్11లో మూడో పక్ష సమాచారం, సెక్షన్18లో ఫిర్యాదుల విచారణ, సెక్షన్19లో అప్పీలు, సెక్షన్20లో జరిమానాలు, సెక్షన్22లో చట్టానికి ప్రాధాన్యం, సెక్షన్24లో మినహాయింపు పొందిన సంస్థలు, సెక్షన్25లో వార్షిక నివేదిక, సెక్షన్26లో అవగాహన కార్యక్రమాలు, సెక్షన్27, 28లలో నియమాల రూపకల్పన వంటి అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి అధికారి ఆర్టీఐ చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని ప్రధాన సమాచార కమిషనర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఆర్టీఐ చట్టం అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు చట్టంపై మరింత అవగాహన పెంపొందించుకుని, దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య, సురేష్ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ నిరక్ష్యంతో ఆగిపోతున్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

5 నెలల నుండి ఆఫీసు చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు

బాధితుడు గోవిందుల రాజకుమార్





మంథని ప్రభాతవార్త:

ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా మంథని మండలం అక్క పల్లి గ్రామాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకుని వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద మరో ప్రాంతానికి తరలిస్తు వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రావలసిన డబ్బులు ఎంఈఓ నిరక్ష్యం మూలంగా ఓ బాధితుడు తన ప్యాకేజీని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి మండలంలోని అక్క పెల్లి గ్రామానికి చెందిన గోవిందుల రాజకుమార్ తన ఇంటితో పాటు స్థలం సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోవడం జరిగింది. కింద ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం కుటుంబ సభ్యులకు పరిహారం అందించాల్సి ఉంటుంది ఈ క్రమంలో గోవిందుల రాజ్ కుమార్ కుటుంబంలో తన సోదరికి పరిహారం అందింది కానీ గోవిందుల రాజకుమార్ కు స్కూల్ సర్టిఫికెట్ లేక పోవడంతో సింగరేణి యాజమాన్యం అతనికి రావాల్సిన ఆర్ అండర్ ప్యాకేజీని నిలిపివేశారు. ఈ విషయంలో బాధితుడు రాజ్ కుమార్ సింగరేణి యాజమాన్యం వద్దకు పలుమార్లు వెళ్లి తనకు రావలసిన ప్యాకేజీని ఇవ్వాలని కోరగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నట్లుగా స్టడీ బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించడంతో పాటు సింగరేణి యాజమాన్యం 210226 న నేరుగా జిల్లా విద్యాధికారికి లేఖ రాశారు. సింగరేణి యాజమాన్యం రాసిన లేఖ ను జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారికి పంపించారు. అదేవిధంగా మండల విద్యాధికారి మండలంలోని అక్క పెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఆ లేఖ ను సిఫార్సు చేసి విచారణ చేసి సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. లేఖ ఆదేశం ప్రకారం స్థానిక ప్రధానోపాధ్యాయుడు గోవిందుల రాజకుమార్ పేరుతో స్టడీ, బర్త్ సర్టిఫికెట్లు లేఖ ద్వారా తెలియజేస్తూ మండల విద్యాధికారికి పంపించారు. కానీ మండల విద్యాధికారి ఆ లేఖను జిల్లా విద్యాధికారికి పంపించడంలో దాదాపు 5 నెలలపాటు తాత్సారం చేస్తున్నారు. దీనితో లబ్ధిదారునికి రావలసిన ఆర్ఎంఆర్ ప్యాకేజీ నిలిచి పోవడంతో గోవిందుల రాజ్ కుమార్ కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. తనకు సింగరేణి యాజమాన్యం నుండి రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ. 3.75కోట్లు మండల విద్యాధికారి నిరక్ష్యం మూలంగా నిలిచిపోయిందని ఈ విషయం పైన జిల్లా విద్యాధికారి స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

రెండు పేర్లు ఉండటంతో విచారణ చేస్తున్నాం

-ఎంఈఓ దాసరి లక్ష్మి

మంథని మండలం అక్క పెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి గోవిందుల రాజ్ కుమార్‌కు సంబంధించిన అడ్మిషన్ రిజిస్టర్లో రెండు పేర్లు ఉండటంతో తాము పూర్తిస్థాయిలో విచారణ చేసి సర్టిఫికెట్ ఇస్తామని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. సింగరేణి యాజమాన్యం సిఫారసు ప్రకారం జిల్లా విద్యాధికారి నుండి తనకు లేఖ వచ్చిందని ఆ లేఖను స్థానిక ప్రభుత్వ పాఠశాలకు పంపించి హెడ్మాస్టర్ ద్వారా విచారణ చేసి సర్టిఫికెట్ పంపించడంలో ఎలాంటి నిరక్ష్యం లేదన్నారు. గోవిందల రాజకుమార్ పేరు స్థానంలో అడ్మిషన్ రిజిస్టర్ లో బడితెల నగేష్ తండ్రి శంకర్ అని ఉండగా దానిని దిద్ది గోవిందుల రాజకుమార్ తండ్రి శంకర్ అని ఉందని కులము పేరు కూడా తప్పుగా ఉందని ఆమె తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి తాము జిల్లా విద్యాధికారికి నివేదికను త్వరలో సమర్పిస్తామని ఆమె తెలిపారు సింగరేణి యాజమాన్యం నుండి లబ్ధిదారునికి రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ని అడ్డుకునే విధంగా తాము వ్యవహరించడం లేదని ఆమె వివరణ ఇచ్చారు.

బార్ కౌన్సిల్ సభ్యురాలు శైలజకు ఘన సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు, గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజకు సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏకైక న్యాయవాదిగా సిహెచ్. శైలజ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె ఎన్నికతో జిల్లా న్యాయవాదుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని శైలజను కోరారు. న్యాయవాదుల హక్కుల



పరిరక్షణకు ఆమె కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణతో పాటు న్యాయవాదులు దివాకర్ రావు, శ్రీనివాసరావు, శ్రీరాములు, తిరుపతి రెడ్డి, భూమయ్య, రమేష్, అజయ్, శ్యామ్ సుందర్, వెంకటేష్, పృథ్వీ, స్నేహ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామగుండం అభివృద్ధి అంశాలపై ప్రజాభవన్‌లో భేటీ

భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామగుండం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రామగుండం ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ భేటీలో బొంతల రాజేష్, కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, దూళికట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో అక్రమ చేపల చెరువుల కూల్చివేత

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ చేపల చెరువులను అధికారులు కూల్చివేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కూల్చివేతల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 22 అక్రమ చేపల చెరువులను తొలగించడం జరిగింది. ఇందులో ముర్మూర్ గ్రామంలో 17, సోమన్‌పల్లి గ్రామంలో 2, పొట్యాల గ్రామంలో 2, ఎల్లంపల్లి గ్రామంలో 1 చొప్పున అక్రమ చెరువులను గుర్తించి తొలగించామని,ఈ చర్య ద్వారా గత 6 సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కూల్చివేత ప్రక్రియలో నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

నేరాలు-దారుణాలు



ప్రమాదవశాత్తు చెరువులో పడి యువతి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు చెరువులో పడి యువతి మృతి చెందిన సంఘటన మంగళవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బంటు జ్యోతి (28) యువతి బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందింది. బట్టలు ఉతికే సమయంలో కాలు జారీ చెరువులోకి పడిపోవడాన్ని గమనించిన గ్రామస్తులు బయటకు తీయటానికి ప్రయత్నించగా అప్పటికే యువతీ మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పంట డబ్బులు తక్షణమే చెల్లించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పంట డబ్బులు తక్షణమే చెల్లించాలనీ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం డిమాండ్ చేశారు. పెద్దపల్లి మండలకార్యలయంలో రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలోరైతుల సమస్యల పై నాయబ్ తాశీల్దార్కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం మాట్లాడుతూ....వేసంగిలో రైతు లు పండించిన వరి, మొక్కజొన్న, మిర్చి ప్రభుత్వం కొనుగోలు చేసింది. పంట డబ్బులు నేటికీ రైతు ఖాతాలో జమ కాలేదు. తద్వారా రైతు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నాడు. ప్రభుత్వం తక్షణమే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నది. రైతు లకు, కౌలు రైతులకు, కూలీలకు ప్రభుత్వం నూతన పంట రుణాలను మంజూరు చేయాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ సర్కార్ రైతంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు తెర తీయబోతుందన్నారు.మోడీ పాలనలో రైతు తన భూమిలో తనే కూలీగా జీవించే రోజులు రావడం సిగ్గుచేటు. వ్యవసాయరంగం పోరాటాలద్వారానే రక్షించు కుందాం అన్నారు.ఈ కార్యక్రమం లో రైతు కూలీ సంఘం నాయకులు కోరేపు మల్లేష్, ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్‌కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించిన దరఖాస్తుదారులకు 100 శాతం ప్రొసీడింగ్స్‌ను సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి ఆస్కారం ఇవ్వొద్దని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ అమలు ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటివరకు అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌కు గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫీజులు చెల్లించిన ప్రతి దరఖాస్తుదారుకు ఆలస్యం లేకుండా ప్రొసీడింగ్స్ అందించాలని, ఎల్ఆర్ఎస్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తానని పేర్కొన్నారు. వేగవంతంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య వాహనాలు, ఫాగింగ్ యంత్రాలు, ఆయిల్ బాల్స్ తదితర అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ బృందాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచి, భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అశ్విని తానాజీ వాకడే, ప్రఫుల్ దేశాయ్, స్వామి, బషీర్, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖమ్మం ఘటనపై నిందితుడికి శిక్ష విధించాలి

మేడిపెల్లి, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటన ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వేసవి సెలవుల కోసం తన తాత ఇంటికి వచ్చిన చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడి, అనంతరం ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించిన బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితుడికి అత్యంత కఠిన శిక్ష విధించాలని సిపిఐ, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఒక చిన్నారి నవ్వులు, ఆశలు, భవిష్యత్తును నాశనం చేసిన ఈ అమానుష ఘటన మానవత్వానికే సిగ్గుచేటు" అని సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. అమాయక బాలికలు సైతం సురక్షి తంగా జీవించలేని పరిస్థితులు ఏర్పడటం సమాజానికి ప్రమాదకర సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు.నిర్భయ ఘటన తర్వాత ఎన్నో చట్టాలు, ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చినా మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యాచారాలు తగ్గకపోవడం విచారకరమని పేర్కొన్నారు. నేరం చేసిన వారికి



వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలు అమలు కానంత వరకు ఇటువంటి ఘటనలు ఆగవని అభిప్రాయపడ్డారు.సమాజంలో పెరుగుతున్న అశ్లీలత, మత్తు పదార్థాల వినియోగం, గంజాయి, డ్రగ్స్ వ్యాప్తి, కొన్ని సామాజిక మాధ్యమాల్లో నియంత్రణ లేకుండా వ్యాపిస్తున్న అసభ్య కంటెంట్ యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని మహిళా సంఘాల నాయకులు తెలిపారు. మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, మహిళల పట్ల గౌరవం వంటి అంశాలు బలహీనపడటం కూడా ఇటువంటి నేరాలకు కారణమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో నైతిక విలువలు, మహిళల గౌరవం, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు, చిన్నారులు, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒక పాప జీవితం నాశనం అయిన తర్వాత సంతాపాలు ప్రకటించడం కాదు, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితుడైన గౌస్ పాశాను చట్టం పరిధిలో అత్యంత కఠిన శిక్ష విధించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మహిళా, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని, బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సంఘాల నాయకులు హెచ్చరించారు. పిట్టల నారాయణ ఎదలా పురం దుబ్బారాజం, ఎదలాపురం గంగారాజు, ప్రజానాట్యమండలి భాద్యుడు చిట్యాల లక్ష్మ ణ్, పారకొండ గంగాధర్ బోల్లే రాజయ్య. మహిళా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహణ

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని లింగంపేట్ అంగన్వాడీ కేంద్రంలో"అమ్మ మాట.. అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి మాట్లాడుతూ, 3 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం చిన్నారులకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సైని మాథ్యూ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం చాటిన లింగంపేట సర్పంచ్

కుమార్తెను ప్రభుత్వ బడిలో చేర్పించి

ఆదర్శంగా నిలిచిన సుప్రియ-హరీష్ రెడ్డి దంపతులు

భీమారం, ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకున్న విశ్వాసాన్ని ఆచరణలో చూపిస్తూ భీమారం మండలంలోని లింగంపేట గ్రామ సర్పంచ్ వెల్మల సుప్రియ, ఆమె భర్త హరీష్ రెడ్డి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. తమ కుమార్తెను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ప్రస్తుతం చాలా మంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న పరిస్థితుల్లో, సర్పంచ్ దంపతుల నిర్ణయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక మౌలిక వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్యా సదుపాయాలపై నమ్మకం ఉంచి తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెల్మల సుప్రియ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలను కూడా అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులు విశ్వాసం పెంచుకోవాలి" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు సర్పంచ్ దంపతుల నిర్ణయాన్ని అభినందిస్తూ, ఇది ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రోత్సాహకరమైన అడుగని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా సమాజానికి మంచి సందేశం వెళ్తుందన్నారు.



అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. భీముని దుబ్బ2 సెంటర్లో అక్షరాభ్యాసం తో పాటు తల్లులకు ఈ సి సి పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో నూతన అడ్మిషన్లను ప్రారంభించారు. అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారులకు కావలసిన పౌష్టికాహారం లభిస్తుందని, మూడు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని చేర్పించాలని సూపర్వైజర్ భారతి అన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను తమ ఇంటి దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి శారీరక అభివృద్ధికి సహకరించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు హిమగిరి, అన్నం లక్షి మ్మ, కల్వకోట హేమలత, చింత అరుణ, ప్రసన్న లక్షి మ్మ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ, అక్రమ మొరం తరలిస్తున్నారని ఆర్డీవో, కు వినతి పత్రం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎస్సారెస్పీ అక్రమ మొరం తరలిస్తు న్నారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంజెఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష మ్మణ్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన ఎస్సారెస్పీ, "శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు" కు సంబంధించిన ఎస్సారెస్పీ, కాలువ ఇరుపక్కల భూమిలో గల "మొరం"ను అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్లాట్ల కోసం చదును చేయడానికి, నూతన ఇండ్ల నిర్మాణాలకు అక్రమంగా మొరమును అమ్ముకుంటూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారని చెట్టుపెల్లి లక్ష మ్మణ్ ఆరోపించారు. ఈ సందర్భంగా చెట్టుపల్లి లక్ష మ్మణ్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఎస్పి కోరుట్ల పట్టణ శివారులోని సంగెం, నాగులపేట, గుమ్లాపూర్, మాచాపూర్, ఆయా గ్రామాలకు ఆనుకొని ఉన్న గ్రామాల పరిధి లోని ఎస్సారెస్పీ, కాలువ ఇరుపక్కల గల ఉన్న "మొరమును" అక్రమంగా తవ్వుకుంటూ కొందరు వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ, భూముల్లో ఎవరైతే అక్రమంగా పంట పొలాలు, తోటలు వేసుకొని సాగు చేస్తున్నారో వారి భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ సొమ్మును కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల సాయన్న లింగంపల్లి నరేష్, జాగర్ల నరేష్, శనిగారపు అరవింద్

మేధావుల సదస్సు విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై అనూప్ రావు, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే మేధావుల సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు బిజెపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18న కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో జరుగు సమావేశానికి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరవుతారన్నారు. ఇట్టి కార్యక్రమనికి వైద్యులు, న్యాయవాదులు, ఇంజనిర్స్, సామాజిక సేవకులు వివిధ కుల సంఘాల నాయకులు, అన్ని ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యం,రిటైర్డ్ గౌర్నమెంట్ ఎంప్లేయిస్ ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్షి మ్మ నారాయణ, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జగిత్యాల జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గిన్నెల శ్రీకాంత్ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, కలాల సాయి చందు, తులసి కృష్ణ , బెక్కం అశోక్ , తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ , మైదం సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ , ఉప్పులూరి రాఘవులు ,బీజేపీఎం నాయకులు ధర్మా సంతోష్ బాల్క ప్రేమ్ సాగర్, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు

మరోసారి ఉదారతన చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అండగా నిలిచారు. ఈ మేరకు క్యాన్సర్ వ్యాధితో పోరాడి అకాల మరణం చెందిన గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన కొట్టేపెల్లి స్రవంతి కుటుంబానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరోసారి తన ఉదారతను చాటుకుంటూ ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల స్రవంతి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ ద్వారా 50వేల రూపాయల తక్షణ సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారికి మరింత లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం ద్వారా మరో 50 వేల రూపాయలు మంజూరి చేయించారు. ఈ మేరకు మంగళవారం గంగాధర లో మంజూరైన చెక్కును మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. తహసిల్దార్ అంబటి రజిత, మృతురాలు స్రవంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైద్యం, విద్యలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 16, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను కఠినంగా ఆదేశించారు. మంగళవారం ఆయన నర్సాపూర్(జి) మండలంలో మెరుపు తనిఖీలు నిర్వహించి పలు శాఖల పనితీరును సమీక్షించారు.ఉదయం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓపీ విభాగంలో రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మందుల గది, ఇంజక్షన్ గది, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్ వార్డులతో పాటు ల్యాబ్, ప్రసూతి వార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న మందులకు, గదిలో ఉన్న మందులకు తేడా ఉందేమో స్వయంగా సరిచూశారు. ఓపీ, ఐపీ రిజిస్టర్లు, జనన మరణాల రిజిస్టర్లను పరిశీలించి రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డిని ఆదేశించారు. "ప్రజలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ 24 గంటలూ అందుబాటులో ఉండాలి. నిరక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని హెచ్చరించారు. గర్భిణులకు అందుతున్న సేవలు, టీకాల కార్యక్రమంపై ప్రత్యేకంగా ఆరా తీశారు.అక్కడి నుంచి నేరుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వసతి గృహానికి వెళ్లారు. వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం భోజనం వండారా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థినులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. "చదువుతోనే మీ భవిష్యత్తు మారుతుంది. రోజూ బడికి హాజరుకావాలి" అని వారికి సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై హాజరు శాతం 100శాతం ఉండేలా చూడాలని, నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుప్పట్లను కలెక్టర్ స్వయంగా అందజేశారు.మధ్యాహ్నం మోతాక్ పల్లి గ్రామ శివారులోని సుద్ద వాగు ఇసుక రీచ్‌ను పరిశీలించారు. రీచ్ వద్ద నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. "ప్రతి ఇసుక లారీకి ఖిమన ఇసుకఖి యాప్ ద్వారానే బిల్లు జనరేట్ కావాలి. యాప్ లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలను వెంటనే సీజ్ చేసి, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి" అని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. రీచ్ వద్ద 24 గంటలూ ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, నర్సాపూర్(జి) తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఎంఈఓ, ఏపీఎం, ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 16, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా చేపట్టబోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య లతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షి చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదిగా వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, అదే రోజున జిల్లాలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 2026 వనమహోత్సవం లో భాగంగా జిల్లాలో 41 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటడంలో సంబంధిత అధికారులకు అటవీ అధికారులు సహాయం అందిస్తారని, మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. అటవీ భూముల తగాదాలు ఉన్నచోట వెదురు మొక్కలను నాటాలని, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో మొక్కలను నాటాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఉత్సవాల్లో తెలంగాణ సంస్కృతి

ఒడిశాకు బయలుదేరిన ఒగ్గు డోలు బృందం

శీతల్ షష్టి మహోత్సవాల్లో రాఘవపూర్ కళాకారుల హంగామా

పెద్దపల్లి నుండి రైలులో ప్రయాణమైన కళాకారులు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

జాతీయ స్థాయి ఉత్సవాల్లో ఒగ్గు డోలు ప్రదర్శన ఇవ్వడానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన కళాకారుల బృందం ఒడిశాకు పయనమైంది. ఒడిశా రాష్ట్రంలోని చంబల్ పూర్ లో జరిగే శీతల్ షష్టి మహోత్సవాలలో పాల్గొనడానికి పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కుంట రాజ్ కుమార్ ఒగ్గు డోలు కళాకారుల బృందాన్ని ఆహ్వానించారు. ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో రాఘవపూర్ బృందం తమ ప్రదర్శనను ఇవ్వనుంది. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 45 బృందాలు వేర్వేరుగా ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు రాజ్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి ఉత్సవాల్లో ఒగ్గు డోలు ప్రదర్శన ఇచ్చే అవకాశం రాఘవపూర్ గ్రామానికి దక్కడం గర్వకారణమని, కార్యక్రమంలో అత్యంత వైభవంగా ప్రదర్శన ఇచ్చి తెలంగాణ సంస్కృతిని చాటుతామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుండి ఈ కళాకారుల బృందం రైలులో ఒడిశా రాష్ట్రానికి బయలుదేరింది. ఈ ఒగ్గు డోలు బృందంలో కళాకారులు కుంట సదాయ్య, చిమ్మల్ల అశోక్, కుంట లింగమూర్తి, ఈరు రమేష్, జంగిలి దిలీప్, జంగిలి రాజు, పెద్ది వెంకటేష్ ఉన్నారు.



వార్షిక లక్ష్యాల ప్రకారం బ్యాంకుల్లో రుణాలు అందించాలి

2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3546.80 కోట్ల రుణాలు

రుణ ప్రణాళికను ఆవిష్కరించిన కలెక్టర్ హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16, ప్రభాతవార్త:



బ్యాంకుల్లో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల ప్రకారం అర్హులైన వారందరికీ రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ హరిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 2025 26 ఆర్థిక సంవత్సరం 4వ త్రైమాసిక రుణాల ప్రగతిపై సిర్పూర్ టి శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, బ్యాంకు అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను 100!! సాధించాలని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద వ్యాపారస్తులకు, చిన్న పరిశ్రమలకు పూర్తి స్థాయిలో బ్యాంకులు రుణాలు అందించి సహకరించాలన్నారు.అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సంవత్సరంలో 6294 సంఘాలకు గాను రూ. 411 కోట్లు అందజేయాల్సి ఉండగా, 202526 రుణాల కింద 2609 సంఘాలకు మాత్రమే రుణాలు అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన సంఘాలకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, చిరు వ్యాపారం చేసుకునే వారికి పీఎం సహాయ నిధి, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద చేతివృత్తుల వారిలో అర్హులైన యువతీ యువకులకు రుణాలు అందించాలన్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల పనితీరు మెరుగుపడాలని, పరిశ్రమలు, పాల డైరీలు, గొర్రెల పెంపకం, చేనేత, మత్స్య పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు రుణాలు అందించి వారిని ప్రోత్సహించాలని కోరారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు విద్యా రుణాలు, గృహ నిర్మాణ రుణాలు నిరభ్యంతరంగా అందించి యువత ప్రగతి సాధించేలా బ్యాంకర్లు తోడ్పడాలని సూచించారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ బ్యాంకర్లు కేవలం ధనికులకు, వ్యాపారవేత్తలకే కాకుండా గ్రామీణ ప్రజలకు, సామాన్యులకు రుణాల పట్ల అవగాహన కల్పించి వారికి రుణాలు ఇచ్చి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.3546.80 కోట్ల రుణ ప్రణాళికను ఆమోదించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో కదలాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్డిఎం హరిప్రసాద్, టీజీబీ ఆర్ఎం, నాబార్డ్ డిడిఎం, వివిధ బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు మరియు ఏపీఎంలు పాల్గొన్నారు

ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ జిల్లా ఇన్‌చార్జిగా శశిభూషణ్ కాచే

మంథని ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టీపీసీసీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా ఇన్‌చార్జీలను నియమించారు.ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఇన్‌చార్జిగా మంథని పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచేను నియమించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా జిల్లాల్లో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తూ పర్యవేక్షి ంచాలని పార్టీ నాయకత్వం సూచించింది.ఈ సందర్భంగా శశిభూషణ్ కాచే మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వర్తిస్తానని శశిభూషణ్ కాచే స్పష్టం చేశారు.

భూసమస్యల పరిష్కారానికి చర్యలు

-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

భూభారతి రెవెన్యూ సదస్సు లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మెట్ పెల్లి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు,ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు.అనంతరం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి,సర్టిఫికెట్లు ప్రజలకు అందించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధుల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని



తెలిపారు.ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.రెవెన్యూ కార్యాలయంలో అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు,క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని,నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈసమావేశంలో మెట్‌పెల్లి ఆర్డీవో నరసింహారావు,తహసీల్దార్ నీత,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం

సర్పంచ్ నర్లకనకమ్మ పోలరాజు

చెడిపోయిన చేతి పంపునకు మరమ్మతులు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని సర్పంచ్ నర్లకనకమ్మ పోలరాజు స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్దకల్వల గ్రామంలో చెడిపోయి దర్శనమిస్తున్న చేతి పంపు సమస్యపై సర్పంచ్ తక్షణమే స్పందించారు. గ్రామస్తుల తాగునీటి ఇబ్బందులను గమనించి సొంత పర్యవేక్షణలో ప్రత్యేక మెకానిక్‌లను రప్పించి చేతి పంపునకు మరమ్మతులు చేయించారు. ముఖ్య కూడలిలో ఉన్న చేతి పంపు చెడిపోవడంతో మహిళలు పడుతున్న ఇబ్బందులు సర్పంచ్ దృష్టికి వెళ్లిన వెంటనే రంగంలోకి దిగి నూతన పైపులు ఏర్పాటు చేయించారు. చేతి పంపు లోపల అరిగిపోయిన పైపులు, రాడ్లను తొలగించి వాటి స్థానంలో కొత్త సామగ్రిని వేయించి గంటల వ్యవధిలోనే మరమ్మతు పనులు పూర్తి చేయించి మళ్లీ నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ముందుంటామని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ నీటి సరఫరాను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి తమ గొంతు ఎండకుండా కాపాడినందుకు పెద్దకల్వల గ్రామ ప్రజలు, మహిళలు సర్పంచ్‌కు, పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మత్తు పదార్థాల అక్రమ రవాణా నిల్వలను అరికట్టడమే పోలీసుల లక్ష్యం

-గోదావరిఖని1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి

-మున్సిపల్ కార్యాలయంలో

యాంటీ నార్కోటిక్స్ వింగ్ ఆకస్మిక తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

మత్తు పదార్థాల అక్రమ రవాణా నిల్వలను అరికట్టడమే పోలీసుల లక్ష్యమని గోదావరిఖని1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామగుండం మున్సిపల్ కార్యాలయం, పార్కింగ్ ప్రాంతంలో గోదావరిఖని1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, అప్జాలోద్దిన్, ఎస్ ఐ మనోహర్ లతో పాటు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సమన్వయంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతం, సందర్శకుల సామగ్రి మరియు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ మరియు వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు



పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ముప్పుగా మారిన మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని కోరారు. ప్రజలు మత్తు పదార్థాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొని మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పూర్తిగా తనిఖీ చేశారు.

బలహీన వర్గాల కేంద్ర ప్రభుత్వం అండ

అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర పథకాలు

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడ 37వ వార్డులో ఉజ్వల పథకం లబ్ధిదారురాలు పుల్ల మోనిక రమేష్‌ని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురితో కలిసి బిజెపి జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ భోగ శ్రావణి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం మహిళల ఆరోగ్య రక్షణ కొరకు చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇటువంటి పథకాన్ని తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ కొక్కు అనితగంగాధర్ మరియు జిల్లా పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

బస్ షెల్టర్ ప్రారంభం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్ ను సర్పంచ్ చిట్యాల రాజారామ్,విడిసి అధ్యక్షులు పురై రమేష్,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.కాగా సుమారు రూ.1.40లక్షలతో బస్ షెల్టర్ ను నిర్మించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్,జిపివో రాజేష్,వార్డు,విడిసి సభ్యులు పూండ్ర నారాయణ,మేడిచేలిమేల రాజు,మొండి ప్రశాంత్,చిట్యాల రాజలింగం, తుమ్మల రాజారెడ్డి,లక్కం రాజు,సూర ఇస్తార్, నేరెళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రవళిక అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సూర్గి శ్రీనివాస్ ను మంగళవారం సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని రామ్ నగర్‌లో నివాసం ఉంటున్న షైక్ ఆదిల్ ను సంప్రదిం చగా ఆదిల్ వెంటనే స్పందించి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. కొన్ని రోజుల క్రితం ఆక్టివ్ బ్లడ్ డోనర్ ఆసిఫ్ ఖాజా, ఆదిల్ ను పరిచయం చేసి తనది ఎబి పాజిటివ్ రక్తం అని ఎప్పుడైనా ఎమర్జెన్సీ ఉంటే ఫోన్ చెయ్యమని ఆదిల్ తన నెంబర్ ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి రక్తదానం చేసిన ఆదిల్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ డా రవి, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, ఆసిఫ్ ఖాజా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సూర్గి శ్రీనివాస్ లను పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

పెద్దపల్లి రైల్వే జంక్షన్ సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ బోగీలు

-కాంక్రీట్ స్లీపర్లు తరలిస్తుండగా మధ్యాహ్నం 3 గంటలకు ఘటన

-రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమైన సాంకేతిక సిబ్బంది

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి రైల్వే జంక్షన్ సమీపంలో కాంక్రీట్ స్లీపర్లు తరలిస్తున్న గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాంక్రీట్ స్లీపర్లు తరలిస్తున్న గూడ్స్ రైలు గౌరెడ్డి రైల్వే గేటు దాటిన అనంతరం అందులోని కొన్ని బోగీలు ఆకస్మాత్తుగా పట్టాలు తప్పాయి. ఊహించని ఈ ఘటనతో ఒక్కసారిగా రైల్వే సిబ్బంది అలర్ట్ అయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో గూడ్స్ రైలు కావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సాంకేతిక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన బోగీలను తొలగించి, రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరించేందుకు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడానికి గల సాంకేతిక కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే స్పష్టం చేశారు.మండల కేంద్రములో ఉన్న రక్షక భట నిలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు.సామాజిక మాధ్యమాల్లోతప్పుడు ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు,వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.ప్రజలు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.మత,సామాజిక,రాజకీయ అంశాల పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలను సహించబోమన్నారు.శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలకు ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని సూచించారు.మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదన్నారు.సరైన పత్రాలు లేకుండా వాహనాలను రోడ్డుపై నడుపరాదన్నారు.అల్లర్లు,ఘర్షణలకు దారితీసే చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు యంత్రాంగం



అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సమాజంలోశాంతి,సామరస్య వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించబోమని,శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన బాధ్యత అని మహేష్ బి.గీతే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోరూరల్ సీ ఐ నాగేశ్వర్ రావు,ఎసై లు సిరిసిల్ల అశోక్,గుగులోతు లక్పతి,సిబ్బంది పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంగళవారము సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర బీసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు ఆధ్వర్యంలో అర్హులైన పలువురికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలలో అయిదు హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రేస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన గౌరినేని చంద్రకళ, సుద్దాల మైసయ్య, కల్వకుంట్ల నర్సింగరావుల కు లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండెల రాజు, సింగల్ విండో డైరెక్టర్ గౌరినేని భగవంత రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర, నర్సింలు, నాయకులు బండెల బాలరాజు,గౌరినేని శ్రావణ్ రావు, పర్శ శ్రీనివాస్,బండెల భిక్షపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సై సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ మెగా లోక్ అదాలత్ చాలా ఉపయోగ పడుతుందని స్థానిక ఎస్ ఐ అశోక్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న సిరిసిల్లలో నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కోర్టుల్లో పెండింగ్‌లోఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అన్నారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,రాజీ పడే కేసులు పరిష్కరించుకోవచ్చని ఎస్ ఐ తెలిపారు.



బాధితుల పరామర్శ బియ్యం పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలంలో ఇటీవల జరిగిన గాలివాన బీభత్సానికి నష్టపోయిన బాధితులను మంగళవారము మండల బిజెపి నాయకులు పరామర్శించారు. గాలి వాన బీభత్సానికి మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన గోగులోత్ పర్శరాములు, భూక్యా దేవేందర్, గోగు లోత్ మంగు కుటుంబాలను పరామర్శించి వారికి 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. నష్టపోయిన బాధితులకు తక్షణం ప్రభుత్వపరంగా సహాయమందించాలని మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేశ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఎన్నికల ముందు వారంలో రెండు రోజులు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి ప్రకృతి వైపరీత్యాల మూలంగా జరిగిన సంఘటనలకు కూడా బాధితులను పరిమర్శించడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలోనే ప్రాంత ప్రజలు కేటీఆర్ కు గుర్తుంటారని విమర్శించారు. ప్రభుత్వము నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ గౌడ్, తిరుపతి, శ్రీనివాస్, నర్సింలు, దేవేందర్ యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ రియాజ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ రియాజ్ ని నియమించినట్లు మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఇర్ఫాన్ అలీ , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. పార్టీ పటిష్టత కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.



చివరి దశకు చేరుకున్న కొనుగోలు కేంద్రాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం చివరి దశకు చేరుకుందని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ స్పష్టం చేశారు. మండలములో28 ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయగా రహీంఖాన్‌పేట,దాచారం,అనంతగిరి,పెద్దలింగాపూర్ కేంద్రాలలోనే ధాన్యం నిల్వలు కొద్దోగొప్పో ఉన్నాయన్నారు.తూకం జరుగని రైతులు ఎలాంటి ఇబ్బంది పడవద్దని సూచించారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

సిరిసిల్ల వార్త



వర్షాలు కురవాలని చిన్నారుల కప్పతల్లి ఆట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ చిన్నారులు సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించారు.మండలములోని కంది కట్కూరు గ్రామ వీధుల్లో కప్పను అలంకరించి,కట్టెకు కట్టి ఊరేగిస్తూ ఇంటింటికి వెళ్లి పాటలు పాడారు.గ్రామస్థులు చిన్నారులపై నీళ్లు చల్లి ఆశీర్వదించారు.రుతుపవనాల ఆలస్యంతో వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలోఈ కార్యక్రమం నిర్వహించారు.వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని చిన్నారులు ప్రార్థించారు.గ్రామ పెద్దలు ఈ సంప్రదాయం గ్రామీణ సంస్క ృతికి ప్రతీక అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహిళలు,యువకులు,రైతులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.వర్షాల కోసం గ్రామాల్లో ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగించడం శుభ పరిణామం అని పలువురు అన్నారు.ఆశించిన మేర వర్షాలు కురవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతగిరి గ్రామ పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడిగా పల్లె మధుసూదన్ రెడ్డి మంగళవారం ఏక గ్రీవ ఎన్నిక అయ్యారు.అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతోసంస్థ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా నా ఎన్నికకు సహకరించిన డై రెక్టర్లకు పాల ఉత్పత్తి దారులకు,ఎన్నికకు సహకరించిన డై రెక్టర్లకు ఉత్పత్తి దారుల కు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువతి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువతి మృతి చెందిన సంఘటన మంగళవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బంటు జ్యోతి (28) యువతి బట్టలు ఉతకడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందింది. బట్టలు ఉతికే సమయంలో కాలు జారీ చెరువులోకి పడిపోవడాన్ని గమనించిన గ్రామస్తులు బయటకు తీయటానికి ప్రయత్నించగా అప్పటికే యువతీ మృతి చెందింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ ఫిర్యాదుల పరిష్కారం విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసమై గురువారము ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తలపెట్టిన సిజిఆర్ఎఫ్ సమావేశం విజయ వంతం చేయాలని గంభీరావుపేట విద్యుత్ శాఖ ఏఈ ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి సమావేశం మొదలవుతుందని వివరించారు. మండల పరిధిలో విద్యుత్ కు సంబంధించిన వినియోగదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ విద్యుత్ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు మరియు వినతులను పరిష్కరించుకోవాలని కోరారు.

బాసర ట్రిపుల్ ఐఐటీ సీటర్లను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

బాసర ట్రిపుల్ ఐఐటీ ప్రవేశాల్లో జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు.ఈ పాఠశాలకు చెందిన పి.శ్రీవల్లి,పి.గంగోత్రి,పి.దీప్తి ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐఐటీలో సీట్లు సాధించి రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆ ముగ్గురు విద్యార్థినులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రతిభ కనబరిచి సీట్లు సాధించిన విద్యార్థినులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి,మిఠాయిలు తినిపించి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని అనడానికి ఈ విద్యార్థినులే నిదర్శనమని కొనియాడారు.ఉన్నత విద్యలోనూ ఇదే ప్రతిభను చాటి తల్లిదండ్రులకు,పాఠశాలకు,జగిత్యాల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థినుల



అద్భుత విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమనోహర చారి,ఉపాధ్యాయురాలు జమున,పోరండ్ల గ్రామ సర్పంచ్ నక్క హరీశ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మోరపల్లిలో నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ గొర్రెల కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ అర్వింద్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన గొర్రెల పెంపకం కేంద్రాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి మంగళవారం సంయుక్తంగా సందర్శించారు.గ్రామానికి చెందిన కర్నే రాజేందర్ రెడ్డి అనే ప్రగతిశీల రైతు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఖినేషనల్ లైవ్‌స్టాక్ మిషన్‌ఖి పథకం కింద కోటి రూపాయల అంచనా వ్యయంతో అత్యాధునిక గొర్రెల పెంపకం యూనిట్‌ను నెలకొల్పారు.ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ కింద 50 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.ఈ నిధులతో లబ్ధిదారుడు మోరపల్లిలో ఆదర్శవంతమైన రీతిలో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేశారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్,డాక్టర్ బోగ శ్రావణి గొర్రెల పెంపకం యూనిట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అక్కడ అందుతున్న వసతులను, గొర్రెల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి,పశుపోషణ రంగాన్ని లాభసాటిగా మార్చడానికి ఇలాంటి వినూత్న పథకాలను అమలు చేస్తోందని కొనియాడారు.కోటి రూపాయల భారీ ప్రాజెక్టుకు 50 లక్షల సబ్సిడీని నేరుగా లబ్ధిదారునికి అందించి కేంద్రం అండగా నిలిచిందని,నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత,రైతులు ఇలాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారుడు రాజేందర్ రెడ్డితో పాటు స్థానిక బీజేపీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తి

-100 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేసి రైతులకు రూ.1,238 కోట్ల చెల్లింపులు

-సన్నబియ్యం సాగుపై అవగాహన కార్యక్రమాలు

-జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన 99 రోజుల "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళ వారం సమీకృత జిల్లా కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లాలో 99 రోజుల కార్యక్రమం ధాన్యము కొనుగోల అంశంపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 6న జిల్లాలోని 385 గ్రామాలు, 100కు పైగా మున్సిపల్ వార్డుల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రారంభంలో పరిశుభ్రత కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో చేపట్టి సుమారు 10 వేల పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్లను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య అవగాహన వారాన్ని నిర్వహించి ఎయిడ్స్, క్షయవ్యాధి, సీజనల్ వ్యాధులు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పోలీసు శాఖ సమన్వయంతో "అరైవ్ అలైవ్" రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.సంక్షేమ వారోత్సవాల్లో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీతో పాటు 1,500 ఇందిరమ్మ ఇళ్ల గృహజ్యోతి ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు జిల్లాలోని పాఠశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 10 నాటికి కొనుగోళ్లు పూర్తి చేసి, జూన్ 11 నాటికి రైతులందరికీ చెల్లింపులు పూర్తిచేసినట్లు చెప్పారు. కేవలం 45 రోజుల్లో 85,616 మంది రైతుల నుంచి 5,19,156 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రూ.1,238 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. అలాగే ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

రైతు నేస్తంలో రైతుల సందేహాలకు సమాధానాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ పూడూరు రైతు వేదిక నుంచి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని రైతులతో యూరియా బుకింగ్ యాప్ వినియోగం, దాని ప్రయోజనాలపై చర్చించారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు యూరియా బుకింగ్ యాప్, ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు రామిరెడ్డి వరి సన్న రకాల కొనుగోలు, బోనస్ చెల్లింపులపై తన సందేహాలను రాష్ట్ర వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గోగూరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వరి కోత అనంతరం కొయ్యకళ్లను భూమిలో కలిపే యంత్రాలను సబ్సిడీపై అందు బాటులోకి తీసుకురావాలని అధి కారులను కోరారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులు తమ సమస్యలు, సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో చర్చించి పరిష్కారాలు పొందే అవకాశాన్ని వినియోగిం చుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, శ్రీలత, తేజస్విని, కృషి సఖిలు రమాదేవి, లత, పలువురు రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని 10వ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ విజయలక్షి ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యను అందించడంతో పాటు పిల్లలకు పోషకాహారం అందజేస్తామని తెలిపారు. అలాగే ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువును కొలిచి వారి ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తామని వివరించారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పద్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగు

-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: కంప్యూటర్ శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం వాల్మీకి ఆవాసంలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం గత 32 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా వసతి, భోజనం, విద్యా సౌకర్యాలను అందిస్తూ గొప్ప సేవ చేస్తోందన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి నడవడి, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడం హర్షనీయమన్నారు. ్ర ప్రధాన వక్త గా విచ్చేసిన తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సేవా భారతి ద్వారా దేశంలో సుమారు 1,75,000 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత సమాజంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి సంజయ్,సంతోశ్, కౌన్సిలర్ ప్రశాంత రావు,సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్సి సుబ్రహ్మణ్యం, ఆవాస కార్యదర్శి మదన్మోహన్ రావు,ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, కైలాసం కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గౌరిశెట్టి హరీశ్,అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మెర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి.

వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించిన దరఖాస్తుదారులకు 100 శాతం ప్రొసీడింగ్స్‌ను సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి ఆస్కారం ఇవ్వొద్దని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్ఆర్ఎస్ అమలు ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటివరకు అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌కు గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫీజులు చెల్లించిన ప్రతి దరఖాస్తుదారుకు ఆలస్యం లేకుండా ప్రొసీడింగ్స్ అందించాలని, ఎల్ఆర్ఎస్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తానని పేర్కొన్నారు. వేగవంతంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య వాహనాలు, ఫాగింగ్ యంత్రాలు, ఆయిల్ బాల్స్ తదితర అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణ బృందాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచి, భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పారిశుద్ధ్య చర్యలను మరింత ముమ్మరం చేయాలని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అశ్విని తానాజీ వాకడే, ప్రఫుల్ దేశాయ్, స్వామి, బహీర్, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



హుజురాబాద్‌లో ఘనంగా బడిబాట

-- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన మున్సిపల్ చైర్‌పర్సన్, డీఈఓ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట షెడ్యూల్‌లో భాగంగా హుజురాబాద్‌లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) నరెడ్ల ప్రశాంత్ రెడ్డి హాజరైనట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నూతనంగా పాఠశాలలో అడుగుపెట్టిన చిన్నారి విద్యార్థులకు డీఈఓ నరెడ్ల ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసినిలు స్వయంగా చేతులు పట్టి అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులతో పలకలపై అక్షరాలు దిద్దించి, వారికి విద్యా కానుకలు అందించి నిండు మనసుతో ఆశీర్వదించారు.

-- విద్యా జీవితానికి అక్షరాభ్యాసమే తొలిమెట్టు

-- మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... అక్షరాభ్యాసం అనేది కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాదని, పిల్లల విద్యా జీవితానికి ఇది ఒక బలమైన తొలిమెట్టు అని కొనియాడారు. బాల్యంలో పడే ఈ విద్యా పునాదే వారి భవిష్యత్తును ఉన్నతంగా, ఉజ్వలంగా తీర్చిదిద్దుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక పాఠశాలలకు ఏ అవసరం ఉన్నా, ఏవైనా సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే ప్రాధాన్యత క్రమంలో వాటిని తప్పకుండా సమకూరుస్తామని ఆమె ఘనంగా హామీ ఇచ్చారు.

-- నాడు నేను ఇక్కడే చదువుకున్నా...

-- ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికాహారం.... డీఈఓ నరెడ్ల ప్రశాంత్ రెడ్డి

అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) నరెడ్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభోత్సవాలు పండుగ వాతావరణంలో, అత్యంత వైభవంగా జరిగాయని గుర్తు చేశారు. మంగళవారం బడిబాటలో భాగంగా అక్షరాభ్యాసం పొందిన చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమకంటే గొప్ప స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తాను కూడా హుజురాబాద్ వాస్తవ్యుడినేనని, ఇక్కడి స్థానిక శిశు మందిరంలోనే ప్రాథమిక విద్యాభ్యాసం చేశానని డీఈఓ ఈ సందర్భంగా ఎంతో గర్వంగా గుర్తు చేసుకున్నారు. తాను చదివిన గడ్డపై విద్యాశాఖ అధికారిగా సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉదయం పూట పౌష్టికరమైన అల్పాహారంతో పాటు పాలు, రాగిజావను అందిస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, వారిలో శారీరక, మానసిక పోషకాన్ని పెంపొందించడం, మధ్యలోనే బడి మానేసే వారి సంఖ్యను పూర్తిగా తగ్గించడమే ఈ ప్రతిష్టాత్మక పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మున్సిపల్ చైర్ పర్సన్ తమ సహకారం అందించాలని కోరారు. అలాగే మండలంలోని పాఠశాలల్లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు



ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎంఈఓ శ్రీనివాస్‌ను ఆదేశించారు.

-- ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తాం... ఎంఈఓ విడపు శ్రీనివాస్

మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) తమ మండలానికి రావడం ఇక్కడి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. డీఈఓ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని పాఠశాలల సమాచారాన్ని, మౌలిక వసతుల అవసరాలను ఎప్పటికప్పుడు సేకరించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ విద్యా పండుగ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోయల్కార్ భారతి, సొల్లు సునీత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి.ఎం. శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగుల రాధిక, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా గ్రామ సర్పంచ్ అక్షయ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఖాదర్ గూడెం గ్రామ సర్పంచ్ అనవేని అక్షయ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను మంగళవారం గ్రామ పాలకవర్గం గ్రామస్తుల



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాలకవర్గం గ్రామస్తులతో కలిసి సర్పంచ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పోలవేణి శ్రీలత రాజేష్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు కీసరి సాధానందం, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



పోలీసు రవాణా శాఖల జాయింట్ ఆపరేషన్

విద్యార్థుల రవాణా వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో పాఠశాల విద్యార్థుల రవాణా వాహనాల భద్రతపై పోలీస్, రవాణా శాఖ అధికారులు మంగళవారం జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థుల రవాణా వాహనాలపై దృష్టి సారించేందుకు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాలో నిమగ్నమైన వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు.

ఈ తనిఖీలలో భాగంగా, ఫిట్‌నెస్ లేని 17 స్కూల్ బస్సులు , 50 ఆటోలను సీజ్ చేశారు. సరైన పత్రాలు లేని 64 వాహనాలపై, యూనిఫాం



ధరించని 13 మంది డ్రైవర్లపై, నంబర్ ప్లేట్ లేని వాహనం , ఓవర్‌లోడింగ్‌తో నడుపుతున్న 9 వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మొత్తంగా 87 వాహనాలపై ఉల్లంఘనలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

"ప్రతి చిన్నారి భద్రత మనందరి బాధ్యత. పాఠశాల వాహనాల డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదు. వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ , ఇతర పత్రాలు ఉండాలి. వేగ నియంత్రణ పాటిస్తూ, మొబైల్ ఫోన్ వినియోగం లేదా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి కవిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ దేవతల పంచదశ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ కు ఆహ్వానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో జరిగే శ్రీభూలక్ష్మీ,మహాలక్ష్మీ మ్మ,నాభిశిల (బొడ్రాయి) ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)కు కమిటీ సభ్యులు ఆహ్వాన కరపత్రం అందజేసి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.జగ్గయ్యపల్లి



గ్రామం లో తేది:17062026 నుండి19062026 వరకు జరుగనున్న శ్రీ భూలక్ష్మీ, మహాలక్ష్మీ మ్మ, నాభిశిల (బొడ్రాయి) పోచమ్మ తల్లి పంచదశ వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరై అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్ పొనగంటి రాము, కమిటి సభ్యులు మాజీ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు,ఉపసర్పంచ్ నాయినేనీ వెంగల్ రావు, ఉపేందర్,శ్రీకాంత్,శ్రీనివాస్,సంపత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ పోల్నేని రవీందర్ రావుకు ఘన నివాళి..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షులుగా 1997 సంవత్సరంలో కొనసాగుతున్న స్వర్గీయ పోల్నేని రవీందర్ రావు వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, టంగుటూరి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ప్రజా మద్దతు కూడగట్టేందుకు ఎల్ కే అద్వానీ చేపట్టిన రథయాత్ర పర్యటనను జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో విజయవంతం చేసిన రవిందర్ రావును టార్గెట్ చేసిన నక్సలైట్లు బిజెపికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. రాజీనామా చేయని యెడల చంపుతామని బెదిరించినా, భయపడని రవిందర్ రావు ప్రజా ఉద్యమాలు చేపట్టి బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్న రవీందర్ రావును టార్గెట్ చేసిన సంఘవిద్రోహ శక్తులు 1997 జూన్ 15వ తేది అర్ధరాత్రి అడ్డగించిన నరహంతక నక్సలైట్లు విపరీతంగా కొట్టి, హత్య చేశారని, రవీందర్ రావు భౌతికంగా దూరం చేశారు. కానీ తన ఆశయాలను దూరం చేయలేదని తెలిపారు. జమ్మికుంట గడ్డ నుంచి రవిందర్ రావు తో పాటు సమ్మిరెడ్డి దేశంకోసం బలిదానం అయ్యారని, ఎందరో త్యాగాలతో నేడు పార్టీ కేంద్రంలో, మేజారిటి రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, రవీందర్ రావు త్యాగాలను స్మరించుకుంటూ పట్టణ బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, జిల్లా నాయకులు, పట్టణ పధాదికారులతో పాటు బూత్ అధ్యక్షులు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



జమ్మికుంట శ్రీసరస్వతి విద్యాపీఠంలో బాలికల గురుకులం ప్రారంభం...

..దేశభక్తిని పెంపొందిస్తున్న శ్రీ విద్యారణ్య ఆవాస గురుకులాలు...

..దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా మంత్రి లింగం సుధాకర్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం (కేశవపురం)లో మంగళవారం బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. చామర్తి ఉమామహేశ్వర్ రావు రిటైర్డ్ ఐఏఎస్ దక్షి ణ మధ్యక్షేత్ర అధ్యక్షులు,ఈ కార్యక్రమంలో దక్షి ణ మధ్యక్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి, పతకమూరి శ్రీనివాస్ తెలంగాణ విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి తేళ్ళ రాజమౌళి జిల్లా కార్యదర్శి, చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమితి అధ్యక్షులు,ముక్కా జితేందర్ గుప్తా పాఠశాల అధ్యక్షులు, సమితి, ప్రభందకారిణి సభ్యులు హితైషులు పాల్గొన్నారు. 1983 ఆరంభం అతి తక్కువ సంఖ్యతో బాలురకు మాత్రమే ప్రారంభం జరిగ్గిది . పూజారి స్నాబయ్య తేళ్ళ రాజమౌళి, ప్నాడురంగ విఠల్ సమయాలలో 2012 వరకు ఆవాసం దినదినాభివృద్ధి చెద్నిది. 2012 న్నుడి శ్రీనివాస రెడ్డి సమయంలో బాలికలకు ప్రవేశం ప్రారంభించారు.పాత భవనంలో తక్కువ సౌకర్యాలతో అమ్మాయిలకు వసతి కల్పిన్చడ జరిగి0ది. బాలికల సంఖ్య మ్నుదు 20 న్నుడి క్రమంగా 65 కు చేరేవరకు వారికి ప్రత్యేక భవనం అవసరం ఏర్పడ్డిన్ది. సుధాకర్ రావు సమయంలో అమ్మాయిలకు వేరే భవనం ఉండాలనే ఆలోచనతో బాలికా వసతి భవనం పూర్తి చేసి మాన్యశ్రీ ల్గింగం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా 1892024 న భవన ప్రారంబం జరిగ్గిది. అమ్మాయిల సంఖ్య క్రమంగా 65110150 కి గత సం చేర్నిది. ఈ విద్యా సంవత్సరంలో మరిన్నొత మంది బాలికలను అదనంగా చేర్చుకోవాలనే ఆలోచనతో ప్రస్తుత ఎక్స్టెన్షన్ బ్లాక్ నిర్మాణం చేశాము.పాఠశాల మొత్తం సంఖ్య 530 కావడంతో పాత అన్నపూర్ణ భోజన మండపం సరిపోక అమ్మాయిలకు ఇబ్బది కలిగ్నిది . అ్నదుకే బాలికలకు ప్రత్యేక భోజన శాల నూతన భవనంలో ఏర్పాటు చేశాము.అంతే కాక్నుడా అమ్మాయిల నైట్ స్టడీ అవర్స్ కొరకు ఈ సంవత్సరంలో నూతన భవనంలోనే ఏర్పాటు చేలనుక్నొటున్నాము. ఈ భవనం తర్వాత బాలికా వసతి గృహం మిగిలిన క్నాప్నాడు మూలను కూడా పూర్తి చేసి ఎంట్రెన్స్ లో గేట్ అమరుస్తే బాలికలకు పూర్తి ప్రైవసీ ఏర్పడుత్నుది. అప్పుడు పోషకులు మర్నిత సంతృప్తి పడితే ఇంకా బాలికల సంఖ్య పెరిగే అవకాశం ఉంట్నుది.బాలికా వసతి సముదాయ నిర్మాణం ముఖ్య ఉద్దేశం బాలికా విద్యకు మర్నిత దోహదపడుత్నుది.ఒక అబ్బాయి సంస్కారవంతుడైతే అతనొక్కడే సంస్కారి అవుతాడు. కాని ఒక అమ్మాయి సంస్కారవంతురాలైతే కుట్నుబ్నుమతా సంస్కారవంతము అవుత్నుది.ఇంటికి దీపం ఇల్లాలు ఒక మహిళ గృహిణి గా ఇల్లు చక్కదిద్దుత్నుదిఒక తల్లిగా మాతా నిర్మాణ భవతి మంచి సంస్కారవంతమైన సంతానాన్ని అభివృద్ధి చేస్తున్నది.



పట్టుబడ్డ అక్రమ ఇసుక వేలంపాటలో..

ఆరు లక్షల నాలుగు వేల రూపాయల రాబడి..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందుకుంట, కమలాపూర్ మండలలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న సమాచారంతో అటు పోలీసులు, ఇటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఇబ్బడి, ముబ్బెడగా దాడులు నిర్వహించారు. మంగళవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సోమవారం కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు జమ్మికుంట పోలీసులతో కలిసి అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 120 ట్రాక్టర్ల ఇసుకను పోలీసులు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. రెవెన్యూ అధికారులు మంగళవారం విలాసాగర్ గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను వేలంపాట ద్వారా టెండర్లను పిలిచి వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో సుమారు 15 మంది పాల్గొని వేలంపాట పాడగా విలాసాగర్ గ్రామానికి చెందిన ముంజాల చక్రపాణి అనే వ్యక్తి ఆరు లక్షల నాలుగు వేల రూపాయలకు వేలంపాటలో ఇసుక డంపులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్చార్జి తహసిల్దార్ భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్, కార్యాలయ సిబ్బంది తిరుపతిలతో పాటు విలాసాగర్ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు పలువురు పాల్గొన్నారు.



ఇల్లందుకుంటలో బడిబాటలో

విద్యార్థుల అక్షరాభ్యాసం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. రాములు గారు మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతిలో నమోదైన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, 2025 26 విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాల ఇల్లందకుంటలో ప్రీ ప్రైమరీ ఎల్. కె.జి. యు. కె. జి.తరగతులు కూడా ప్రారంభించడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఇల్లందకుంట గ్రామంలో తల్లిదండ్రులు తమ ప్రీ ప్రైమరీ పిల్లలను, ఒకటి నుండి 5వ తరగతి వరకు ఉన్నటువంటి విద్యార్థులను ప్రీ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల ఇల్లందకుంటలో నమోదు చేయించవలసిందిగా కోరారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు గల విద్యార్థులను పి ఎం జడ్పిహెచ్ఎస్ ఇల్లందకుంట పాఠశాలలో నమోదు చేయించవలసిందిగా కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను నమోదు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. రాములు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు తస్లీమ్ సజ్నీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. గోపి, ఉపాధ్యా యులు బి. వరలక్షి మ్మ, సంపత్, జె. వీరస్వామి, కె.నిరోష లతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



చెల్పూర్ పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం

-- ప్రభుత్వ మందులనే వాడాలి...

-- వర్షాకాలం నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

-- డిఎంహెచ్ఓ ఆదేశం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ శ్రీరాం మంగళవారం హుజూరాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ



డాక్టర్ ప్రభుదాస్‌తో కలిసి ఆయన ఆసుపత్రిలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా డీఎంహెచ్ఓ ఆసుపత్రిలోని ల్యాబ్, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్లను స్వయంగా పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం అక్కడి వసతుల మెరుగుదలకు సంబంధించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి ఎటువంటి లోటు లేకుండా, ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

-- బయటి మందులు రాయొద్దు

- నార్మల్ డెలివరీలను ప్రోత్సహించండి....

ఆసుపత్రికి వచ్చే డయాబెటిస్, హైపర్ టెన్షన్ (బీపీ) బాధితులకు బయటి ప్రైవేటు మెడికల్ షాపుల మందులు రాయకూడదని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సరఫరా చేసే నాణ్యమైన మందులనే రోగులకు ఉచితంగా అందేలా చూడాలన్నారు. అలాగే, ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వీలైనంత వరకు నార్మల్ డెలివరీలు (సాధారణ కాన్పులు) అయ్యేలా వైద్యులు, సిబ్బంది చొరవ చూపి, వారిని ప్రోత్సహించాలని సూచించారు. త్వరలోనే వర్షాకాలం ప్రారంభం కానుండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్య సిబ్బంది అంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. మంగళవారం నుండి 15 రోజుల పాటు డయేరియా (అతిసార) నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ రాజేష్‌లతో పాటు ఆసుపత్రి హెల్త్ సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

-అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాకు ప్రస్తుతం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం ఎన్ ఆర్ ఈ జీ ఎస్) కింద 19 కోట్ల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నాయని, ఈ నిధులను జూన్ 30 లోపు పూర్తిగా ఖర్చు చేయడం లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. ప్రణాళిక చేసిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు అవసరమైన కొత్త పనులను కూడా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, కల్వర్టులు తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన మెటీరియల్ కాంపొనెంట్ నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించి, నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ పనులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయని పేర్కొన్నారు. ప్రతి పనిని లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసి నిధుల వినియోగంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, డిఈలు, ఏఈలు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

అంతర్గాం, ప్రభాతవార్త:



రైతాంగ సంక్షేమాన్ని విస్మరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి దారుల కొమ్ము కాస్తున్నాయని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అనుబంద రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మేరుగు చంద్రయ్య అన్నారు.రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అంతర్గాం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఈ మేరకు మాట్లాడారు.ఖరీఫ్ సీజన్ మొదలై నెల రోజులు గడుస్తున్నా ఇంకా రైతులకు విత్తనాలు ఎరువులు సరఫరా చేయలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం చేసేమూడు నల్ల చట్టాలను తీసుకవచ్చి రైతులను నట్టేట ముంచిందని ఆరోపించారు. ప్రభుత్వాలు వెంటనే స్వామినాధన్ కమీషన్ సిఫారాసు లను అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దార్ ప్రసాద్ రావు కు అందజేశారు. కార్యక్రమం లో రైతులు, రైతు కూలీ సంఘం నాయకులు కొల్లూరి మల్లేష్,రాజయ్య, కొమురయ్య, రాజేశం, గట్టయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగి ఈర్ల సురేందర్ భూదందాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై

పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగి ఈర్ల సురేందర్ భూదందాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి మండలం రంగంపల్లి శివారులోని 66/బీ సర్వే నంబర్‌లో తనకు చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 2012లో పెర్క మొండయ్య నుంచి సదరు భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసినట్లు తాండ్ర సదానందం తెలిపారు. ఈ భూమికి సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టా పాసుపుస్తకాన్ని మంజూరు చేసిందని చెప్పారు. అయితే ఈ నెల 8న భూమిని చదును చేసే పనులు చేపడుతుండగా ప్రభుత్వ ఉద్యోగి ఈర్ల సురేందర్ అడ్డుకుని తమపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల పన్నులతో జీతం పొందుతూ ఉద్యోగం చేస్తున్న ఈర్ల సురేందర్ భూదందాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆయన ప్రోద్బలంతోనే కొందరు వ్యక్తులు తమ భూమిపై హక్కులు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తూ కబ్జా యత్నాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై జూన్ 9న పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భూ వివాదంలో పెర్క రాజేశంకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్న తాండ్ర సదానందం, ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. 1983లో భూమిని కొనుగోలు చేశామని కొందరు చెబుతున్నారని, నిజంగా అప్పుడే కొనుగోలు చేసి ఉంటే ఎందుకు పట్టా చేయించుకోలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎవరినీ మోసం చేయలేదని, ఎవరి వద్ద నుంచీ బలవంతంగా సంతకాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఈర్ల సురేందర్ ఎవరి అండతో సెటిల్‌మెంట్లు చేస్తున్నాడో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. తనపై అసత్య ప్రచారం చేసిన పెర్క శ్రవణ్, పెర్క రాజేశం, పెర్క లక్ష్మ ణ్‌లపై పరువు నష్టం దావా వేయనున్నట్లు హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ భూదందాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారంటూ ఈర్ల సురేందర్‌పై మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆయనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెర్క మొండయ్య మాట్లాడుతూ, తమ తాతల నుంచి వారసత్వంగా వచ్చిన 8 గుంటల భూమిని ఆర్థిక అవసరాల దృష్ట్యా 2012లో తాండ్ర సదానందంకు విక్రయించినట్లు తెలిపారు. ఈ విషయంలో అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఈర్ల సురేందర్‌తోపాటు ప్రెస్ మీట్‌లో పాల్గొన్న పెరుక శ్రావణ్ కుమార్, పెరుక పవన్ కుమార్, అన్వేష్ లపై జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, పోలీసులు విచారణ చేపట్టి, కేసు నమోదు చేసి, చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పెర్క మొండయ్య, బోంకూరి ఎల్లయ్య, పెర్క శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పన తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో ఆమె మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా లోని 202425 మరియు 202526 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు గ్రాస్యులు ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించే 3 నెలల శిక్షణకు అర్హులని చెప్పారు.ఆసక్తి మరియు అర్హత గల విద్యార్థులు దీనికి సంబంధించిన పూర్తి వివరాలకు ఈ నెల 20 వ తేదీ లోపు పెద్దపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కల్పనను కలెక్టరేట్ కార్యాలయంలోని ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పెద్దపల్లి వార్త

ఆయిల్‌పామ్ తోటల సందర్శన

- రైతులకు అంతర పంటల సాగుపై అవగాహన



జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండలంలో ఆయిల్ ఫామ్ తోటల సందర్శన,ఈ మేరకు మంగళవారం జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో ఆయిల్‌పామ్ తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులతో సమావేశమయ్యారు.వడ్కాపూర్ గ్రామానికి చెందిన రైతు దాసరి పుష్పలత,దాసరి ప్రశాంత్ రెడ్డి ఆయిల్‌పామ్ వ్యవసాయ తోటను పరిశీలించారు. రైతు 202223 సంవత్సరంలో మొత్తం 14ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టగా, ప్రస్తుతం అందులో 12 ఎకరాలు మొదటి కోతను రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తోట నిర్వహణ,మొక్కల పెరుగుదల,నీటి యాజమాన్యం,ఎరువుల వినియోగం తదితర అంశాలను పరిశీలించారు.మొదటి కోతలో ఎకరానికి సుమారు ఒక టన్ను తాజా పండ్ల గుత్తుల (ఎఫ్ ఎఫ్ బి) దిగుబడి వచ్చింది.ప్రస్తుతం టన్ను ధర రూ,, 23,852/ ఉండటంతో మొదటి కోతలోనే రైతుకు సుమారు రూ,, 2,86,224/ లక్షల వరకు ఆదాయం వచ్చిందని రైతు సంతోషం వ్యక్తం చేసాడు. ప్రతి 15 రోజులకు ఒకసారి కోత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్,పెద్దపల్లి ఉద్యాన అధికారి సుంకే మహేష్,ఉద్యాన విస్తరణ అధికారి బి. మహేష్,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ కె. హరీష్ ,కంపెనీ ప్రతినిధులు,రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు గట్టి పోటీగా పెద్దకల్వల అంగన్‌వాడీ కేంద్రం

సర్పంచ్ నర్లకనకమ్మ పోలరాజు

అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహణ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాలలకు గట్టి పోటీగా పెద్దకల్వల అంగన్‌వాడీ కేంద్రం నిలుస్తోందని సర్పంచ్ నర్లకనకమ్మ పోలరాజు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా పెద్దకల్వల గ్రామంలో సర్పంచ్ నర్లకనకమ్మ పోలరాజు ఆధ్వర్యంలో అమ్మ మాట విను.. అంగన్వాడి బాటపట్టు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒకప్పుడు పిల్లలను ప్రైవేట్ ప్లేస్కూళ్లకు పంపేందుకు ఆరాటపడిన తల్లులు.. నేడు పెద్దకల్వలలోని అంగన్‌వాడీ కేంద్రం వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇక్కడి టీచర్లు, ఆయాల నిరంతర కృషి, ప్రభుత్వ తోడ్పాటుతో ఈ కేంద్రం ప్రైవేట్ పాఠశాలలకు పోటీనిస్తోందని, కేంద్రంలో రంగురంగుల బొమ్మలు, గోడలపై గీసిన విద్యాప్రధానమైన చిత్రాలు పిల్లలను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఇక్కడ కేవలం చదువు మాత్రమే కాకుండా డిజిటల్ విద్యా బోధన ఆటలు, పాటల ద్వారా క్రమశిక్షణ, సామాజిక స్పృహను అలవాటు చేస్తున్నారన్నారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించడమే ధ్యేయంగా నిత్యం గుడ్డు, పాలు, మరియు బాలామృతం పంపిణీ పక్కాగా జరుగుతుందని, పిల్లల ఎత్తు, బరువులను పరిశీలిస్తూ వైద్యాధికారుల సూచనలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మి శంకర్, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, బిఎల్వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రైతన్నా.. జర జాగ్రత్త

మార్కెట్‌లో నకిలీ విత్తనాలు..

ఎరువులు..పురుగు మందులు

అప్రమత్తంగా ఉండండి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం వ్యాప్తంగా రైతులు వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. అయితే మార్కెట్‌లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా లేకపోతే మోసపోయే ప్రమాదం ఉందని, ఎల్లప్పుడూ రైతుల క్షేమం కోరే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరిమహేష్ నియోజకవర్గ రైతన్నలను హెచ్చరిస్తూ, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించిన సూచనలు, పలు సలహాలను ఈ మేరకు సూచించారు అధిక లాభాల కోసం విత్తనాలు, ఎరువుల దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు అంటగట్టే అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో విత్తనాలు, ఎరువులపై అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలువ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి అని, కొనుగోలు చేసిన వాటికీ బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి అని కోరారు. బిల్లుపై విక్రయదారుడి పేరు, కేంద్ర, రాష్ట్ర అమ్మకపు పన్ను నంబర్, రైతు పేరు, గ్రామం పేరు, విక్రయ దారుడి సంతకం, తేదీలు, రకం పేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీలు, నికర తూకం, కంపెనీ పేరు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి అని అన్నారు.లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు కొనవద్దు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్, సీసా, సంచి, డబ్బాలపై సీలుఉందోలేదోనిర్ధారించుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను వానాకాలం పూర్తయ్యేంత వరకు దాచి పెట్టుకోవాలి. విత్తనాలు ఇంటికి తెచ్చిన తరువాత మొలక శాతాన్నిచూసుకోవాలి.సంతృప్తికరంగా ఉంటేనే విత్తనాలు వాడుకోవాలి.ఎరువులు కొనే ముందు సూచనలు చేశారు.డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి. మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి. ఒకవేళ చేతికుట్టు ఉంటే సీసం సీల్ ఉందో లేదో చూసుకోవాలి.ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తి చేసిన సంస్థ, ఉత్పత్తిదారుడి పేరు ఉంటేనే కొనాలని, చిల్లులు పడిన, చిరిగిన ఎరువుల బస్తాలను కొనవద్దు. అన్యపదార్థాలు కలిస్తే ఆ ఎరువు కల్తీదిగా గుర్తించాలి.కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి.ఎరువులు నాణ్యతపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయశాఖ అధికారి సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.పురుగు మందుల విషయంలో వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనల మేరకు పురుగు మందులు కొనుగోలు చేయాలి.పురుగు మందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగు మందు స్థాయిని తెలిపే రంగులుంటాయన్నారు. అత్యంత విషపూరితమైతే ఎరుపు రంగు, విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చరంగ ుగర్తులుంటాయని, వాడిన డబ్బాలు,సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి. పురుగు మందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకుఉపయోగించవద్దు అని పేర్కొన్నారు.మొలకెత్తే,పూత దశల్లో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించాలని చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు. వానాకాలం పంటల సాగుకు వినియోగించే విత్తనాలు,ఎరువులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఇట్టి సలహాలు పలు జాగ్రత్తలు తెలిపారని,చొప్పదండి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కోత్తూరి మహేష్ రైతన్నలకు సూచించారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న విజయవాడ ఎమ్మెల్సీ ఎండి రహుల్ల

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని మంగళవారం విజయవాడ ఎమ్మెల్సీ ఎండి రహుల్ల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి దర్శన భాగ్యం పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, అర్చకులు టెంపుల్ సుపరెండేంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

గ్రామీణ గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



జిల్లాలో గ్రామీణ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామ సర్పంచ్ మడిపల్లి సంజీవ్, ఉప సర్పంచ్ మునిగాల నరేష్, భక్తిని రంజిత్ లో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్, భూపాలపట్నం గ్రామంలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని, సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ మునగాల నరేష్ లకు హామీ ఇచ్చారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల మానసిక ఎదుగుదల

మల్యాల/ ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వల్ల చిన్నారుల మానసిక ఎదుగుదల దోహదపడు తుందని మల్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు, సిడిపిఓ వీరలక్ష్మీ అన్నారు, మండలంలోని పోతారంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ, 2,5 నుండి 6:00 లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలను చేర్పించాలని, కేంద్రాలలో ప్రతిరోజు గుడ్లు భోజనం స్నాక్స్ అందజేయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా ఉచితంగా స్కూల్ మెటీరియల్ కూడా సరఫరా కానున్నాయని, చిన్నారుల్లో అంగన్వాడి కేంద్రాల వల్లనే మెదడు అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని, అంతేకాకుండా ఎత్తు బరువులు తీయించి పిల్లల స్థాయి బట్టి పోషక విలువలు కలిగిన ఆహారాలను అందించడం జరుగుతుందన్నారు, గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొండపలకల గోదాదేవి ఉన్నారు, పిల్లల్ని తప్పనిసరిగా కేంద్రాలలో చేర్పించాలని కూడా కోరారు, కార్యక్రమంలో సూపర్వైజర్ శారద అంగన్వాడీ టీచర్స్ అయిల్నేని శీలత, జమున, వనజ పాల్గొన్నారు,

సర్వపూర్ లో :సర్వపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఫ్రీ స్కూల్ మేళా నిర్వహించారు, పనికిరాని మెటీరియల్ తో తయారు చేసిన ఆట వస్తువులను తల్లులకు చూపించి వివరించారు, ప్రీ స్కూల్ వల్ల పిల్లల శారీరిక మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని , అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూపర్వైజర్ షమీం సుల్తాన్ కోరారు, కార్యక్రమంలో సర్పంచ్ జంగిల్ హనుమంతు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు,

చొప్పదండి వార్త

గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రారంభానికి ఏర్పాట్లు : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంపై అదనపు తరగతి గదులను నిర్మించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్‌తో ఫోన్ లో మాట్లాడి తక్షణమే గదుల నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణం కొరకు మండల పరిధిలోని మధురానగర్‌లో అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గంగాధర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కళాశాల భవన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దమ్మని రాము,ఎమ్మార్వో అంబటి రజిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, సర్పంచ్ వేముల భాస్కర్,కాంగ్రెస్ నాయకులు అట్ల శేఖర్ రెడ్డి,పెంచాల చందు,దాతు అంజి,మేర్జ కొండయ్య,బైరిశెట్టి సంపత్ ,గుండవేని తిరుపతి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం హక్కు

బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు ఏడో వార్డ్ కౌన్సిలర్ సుమలత

గంగారెడ్డి చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం హక్కు.. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేక విష ప్రచారం చేయడం కాంగ్రెస్ నైజం అని చొప్పదండి మున్సిపల్ ఏడో వాడు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండిలో విలేకరులతో సుమలత గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, దోపిడీలను నిలదీసినందుకు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కానీ చొప్పదండి ప్రజలు అమాయకులు కారని ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు చొప్పదండి నియోజకవర్గం ను దోచుకుంటున్నారు అన్ని గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. మీ తప్పుడు ప్రచారాలకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తాము ఎప్పటికీ ప్రజల పక్షాన ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటామని, ఊకదంపుడు ప్రచారాలు చేయమని, అభివృద్ధి చేసేది బి ఆర్ ఎస్ పార్టీ మాత్రమేనని, ఈ విషయం ప్రజలకు కూడా తెలుసని వారన్నారు. ప్రజల పక్షాన మా పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఎప్పటికీ ఆగదని అన్నారు. రానున్నది కచ్చితంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వమే, అప్పుడు ప్రజా తీర్పు ఎలా ఉంటుందో మీకు తెలుస్తుంది అన్నారు. ప్రజల గుండెల్లో ఉన్నది మేమే.. ప్రజా క్షేత్రంలో గెలిచేది మేమే అని సుమలత గంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



నాంపల్లి గుట్ట ఆలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈఓ ఎల్.రమాదేవి ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఆలయ ప్రాంగణం, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, మెట్లు, పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచి, పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఆలయానికి వచ్చే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసరాల్లో చెత్త చెదారం తొలగించడం, పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



ఆలయ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు, సిబ్బంది, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో నిర్వహించి శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం మంగళవారం పూర్ణాహుతితో ముగిసింది. శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, శ్రీ అభినవ విద్యా తీర్థ సదనంలో ఈ నెల 10న ప్రారంభమైన ఈ కార్యక్రమం వైభవంగా వారం రోజుల పాటు కొనసాగింది. వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ కృష్ణ యజుర్వేద పారాయణం, హోమ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులను నిర్వహకులు ఘనంగా సన్మానించారు. వారం రోజుల పాటు జరిగిన యజ్ఞ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు, దాతలు, సేవలకు నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించిన శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనం పూర్ణాహుతితో ముగియడంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సవాన్ని నింపింది. లోక క్షేమం, శాంతి, సుబిక్షం కోసం నిర్వహించిన ఈ కార్ యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.

విద్యార్థులు పట్టుదలతో చదివి రాణించాలి

చందుర్తి / ప్రభాతవార్త:



విద్యార్థులు పట్టుదలతో చదివి అన్ని రంగాల్లో రాణించాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు.చందుర్తి పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంపీడీవో రాధ ఆధ్వర్యంలో మంగళ వారం పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. సర్పంచ్ పులి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు భాశెట్టి భాస్కర్ ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదుపు తప్పి విద్యుత్ స్తంభంను ఢీకొన్న కారు

చందుర్తి / ప్రభాతవార్త:

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన అంజయ్య కు చెందిన కారు మంగళవారం అదుపు తప్పి కట్ట లింగంపేట గ్రామంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. స్థానికుల కథనం ప్రకారం లింగంపేట నుండి చందుర్తికి వెళుతున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గల విద్యుత్తు ఇనుప స్తంభాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు

-దోమల స్వైర విహారం

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో గచ్చిబావి ప్రాంతంలోని మురికి కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. వీధుల్లో చిన్న చిన్న కాల్వలు, పెద్ద కాల్వల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. మరికొన్ని చోట్ల కాల్వల్లో మట్టి పేరుకుపోయి పూడికలు కొన్ని ప్రాంతంలో మురికిని తీసినప్పటికీ మరికొన్ని ప్రాంతాల్లో మురికి చెత్తను తీసేవారే కరువయ్యారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో కల్వర్టుల వద్ద, మరికొన్ని చోట్ల మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పాదచారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ప్లాస్టిక్ వ్యర్థాలపై దాడులు చేసినా పూర్తి స్థాయిలో వాటిని కట్టడి చేయలేకపోతున్నారు. ప్రతిఒక్కరూ ఈ ప్లాస్టిక్ వాడకాలతో పాటు ఇళ్లల్లో ఉన్న వ్యర్థాలు సైతం మురుగుకాల్వల్లో పడేయడంతో మురుగునీరు పారకుండా అడ్డుగా ఏర్పడుతున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి మురుగు కాల్వల్లోని వ్యర్థాలను తొలగించాలంటూ ప్రజలు కోరుతున్నారు.

బార్ కౌన్సిల్ సభ్యురాలు శైలజకు ఘన సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు, గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజకు సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏకైక న్యాయవాదిగా సిహెచ్. శైలజ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె ఎన్నికతో జిల్లా న్యాయవాదుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.న్యాయవాదుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని శైలజను కోరారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు ఆమె కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణతో పాటు న్యాయవాదులు దివాకర్ రావు, శ్రీనివాసరావు, శ్రీరాములు, తిరుపతి రెడ్డి, భూమయ్య, రమేష్, అజయ్, శ్యామ్ సుందర్, వెంకటేష్, పృథ్వీ, స్నేహ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

పెండింగ్ కేసులకు చెక్

-లోక్ అదాలత్‌లో త్వరిత పరిష్కారం సాధ్యం

-ఎస్సై వెంకట్రాజం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేముల వాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన, సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా ప్రజలు సమయం, ధనం ఆదా చేసుకోవడంతో పాటు దీర్ఘకాలిక న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలకవచ్చని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో సంబంధిత ఇరువర్గాలు సహకరించి, పరస్పర అవగాహనతో ముందుకు రావాలని కోరారు.రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ నిర్వహణకు సంబంధించిన కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు తదితర వివాదాలను పరిష్కరించుకోవచ్చని ఎస్సై వెంకట్రాజం తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్‌లో తీసుకునే నిర్ణయాలు చట్టబద్ధంగా అమలులో ఉంటాయని, దీనివల్ల కోర్టు వ్యయాలు తగ్గడంతో పాటు ఇరువర్గాల మధ్య సామరస్య వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని పెండింగ్‌లో ఉన్న తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అగ్రహారం జోడాంజనేయస్వామి ఆలయ ఈవోగా అనిల్ కుమార్

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా నాగుల అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రేడ్ 1 ఈవో స్థాయి అధికారి అయిన అనిల్ కుమార్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు విధుల్లో చేరారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఈఓ అనిల్ కుమార్ అన్నారు.

ఊరు ఒక చోట ..అంగన్వాడీ పాఠశాల మరో చోట

అధికారుల నిర్వాకానికి బడి మానేసిన చిన్నారులు

మంథని ప్రభాతవార్త:



సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా మంథని మండలం అక్క పెల్లి గ్రామం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద మరో ప్రాంతానికి గ్రామం తరలి వెళ్లక ముందే అంగన్వాడి పాఠశాల భవనాన్ని అధికారులు తరలించడంతో గ్రామానికి చెందిన చిన్నారులు బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కపెల్లి గ్రామం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కొత్త రచ్చపెల్లి పక్కకు తరలి వెళ్లాల్సి ఉంటుంది. కానీ సింగరేణి అధికారులు తరలింపు ప్రక్రియను ఇంకా పూర్తి చేయలేదు. కానీ అక్క పెల్లి గ్రామానికి కేటాయించిన స్థలంలో ప్రభుత్వ పాఠశాల తో పాటు అంగన్వాడి పాఠశాల భవనాన్ని నిర్మించారు. కొత్తగా నిర్మించిన అంగన్వాడి భవనం లోకి ఈ విద్యా సంవత్సరం నుండి అంగన్వాడీ టీచర్ ఆయా వెళ్తున్నారు. కానీ విద్యార్థులు ఎవరు పాఠశాలకు వెళ్ళటం లేదు. కొత్త అంగన్వాడి భవనం ప్రస్తుతం అక్క పెల్లి గ్రామానికి దాదాపు పది కిలోమీటర్ల దూరం ఉండటంతో పాఠశాల విద్యార్థులు చిన్నారులు ఇంటి వద్దనే ఉంటున్నారు. విద్యార్థులు ఎవరు పాఠశాలకు రాకపోవడంతో అంగన్వాడి టీచర్ ఆయాలు మాత్రమే ఉంటున్నారు. గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలి వెళ్ళకముందే పాఠశాల ను అధికారులు తరలిం చడంతో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా మారింది. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు వారికి అందించాల్సిన పౌష్టికాహారాన్ని అందించ లేకపోతున్నారు. ఈ విషయం పైన స్థానిక పర్యవేక్షణ అధికారి విద్యార్థులకు అందుబాటులో అంగన్వాడి పాఠశాలను తీసుకొని వచ్చేలా చూడాలని అక్కపెల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థుల వద్దకే అంగన్వాడి టీచర్ వెళ్లేలా చర్యలు

-సిడీపిఓ పుష్పలత

మంథని మండలం అక్క పెల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి పాఠశాల కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించిన విషయం తమ దృష్టికి రాలేదని సిడిపిఓ పుష్పలత తెలిపారు. కొత్త అంగన్వాడి భవనంలో కాకుండా విద్యార్థులు ఉన్న ప్రాంతంలోనే అంగన్వాడీ టీచర్, ఆయా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అదేవిధంగా అక్కపెల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని యధావిధిగా విద్యార్థులు, లబ్ధిదారులు ఉన్న ప్రాంతంలోనే అందించడం జరుగుతుం దన్నారు.ఈ విషయం పైన సంబంధిత సూపర్వైజర్ కు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా ఉండటమే సుందరం ఫౌండేషన్ లక్ష్యం

ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్

రామగిరి ప్రభాతవార్త:

నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా ఉండడమే సుందరం ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ అన్నారు.కమాన్‌పూర్ మండలం, నాగారం గ్రామపంచాయతీ పరిధిలో గుర్రం రమేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబానికి నిత్యావసర సరుకులు, 50 కిలోల బియ్యం, రూ. 3,000/ ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ చేతుల మీదుగా అందజేశారు. గతంలో కూడా ఈ కుటుంబానికి ఫౌండేషన్ తరపున సహాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. మృతుడు గుర్రం రమేష్ అకాల మరణం ఆ కుటుంబానికి ఎంతో బాధాకరమని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ



బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి పటేల్ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు, ఫౌండేషన్ సభ్యులు దండె తిరుపతి, మండల ఉప సర్పంచుల సంఘ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డి సతీష్, ఆది వరాహ టెంపుల్ డైరెక్టర్ సాగి శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి రాజయ్య, సాగి ఉపేందర్ రావు, నల్లాండ పద్మ, నడిగట్టు సురేష్, నల్లాండ శంకర్, గుమ్మడి వెంకన్న, బుట్టిగట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రాగ్‌లైన్ దొంగతనం కేసులో కాంట్రాక్టర్ పై కక్షపూరిత చర్యలు

శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ కాంట్రాక్టు రవి కుమార్

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి ఆర్ జి త్రి ఏరియా సెక్యూరిటీ అధికారుల నిరక్ష్యం వల్ల జరిగిన డ్రాగ్‌లైన్ స్క్రాప్ దొంగతనం కేసులో కాంట్రాక్టర్‌పై కక్షపూరితంగా నష్టపరిహారం మోపే ప్రయత్నం జరుగుతోందని బాధిత శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ కాంట్రాక్టర్ నాగండ్ల రవికుమార్ ఆరోపించారు. మంగళవారం రామగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బాధిత కాంట్రాక్టర్ నాగండ్ల రవికుమార్ మాట్లాడుతూ శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ కాంట్రాక్ట్ 0203 2023న ప్రారంభమై 15042026న ముగిసింది. కాంట్రాక్ట్ ముగిసినట్లు ఏరియా సెక్యూరిటీ కార్యాలయం అధికారికంగా లేఖ కూడా జారీ చేసింది. అయితే కాంట్రాక్ట్ ముగిసిన ఆరు రోజుల తర్వాత, అంటే 21042026న జరిగిన డ్రాగ్‌లైన్ స్క్రాప్ దొంగతనానికి తనను బాధ్యుడిగా చూపిస్తూ రూ.16 లక్షల నష్టం భరించాలని లేఖ పంపడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.దొంగతనం కేసులో పేర్లు వచ్చిన సెక్యూరిటీ గార్డులు శ్రీజ ఇన్ఫ్రా నియమించుకున్న సిబ్బంది కాదని, వారు గత ఆరు సంవత్సరాలుగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న వారేనని తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో మరో కాంట్రాక్టర్ పరిధిలో భద్రతా బాధ్యతలు ఉన్నప్పటికీ తమపై కేసు మోపడం కక్షపూరిత చర్యగా కనిపిస్తోం దన్నారు.పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో దొంగిలించబడిన స్క్రాప్ విలువ సుమారు రూ.1 లక్షగా పేర్కొన్నప్పటికీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మాత్రం ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా రూ.16 లక్షల రికవరీ విధించడం అనుమానాలకు తావిస్తోందన్నారు.సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా తన వివరణ తీసుకోకుండా, ఎటువంటి విచారణ లేకుండానే భారీ మొత్తాన్ని రికవరీ చేయాలని నిర్ణయించడం వెనుక కక్షపూరిత ధోరణి కనిపిస్తోందని ఆరోపించారు. ఏరియా సెక్యూరిటీ అధికారుల భద్రతా వైఫల్యాన్నిశిక్షపుచ్చుకునేందుకు ఒక అమాయక కాంట్రాక్టర్‌ను బలిపశువుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై సింగరేణి సీఎండీ, విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిజమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తనపై విధించిన రూ.16 లక్షల రికవరీ ఉత్తర్వులను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

ఆర్‌జి3లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం ఆర్‌జి3 పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కోరుతూ రీజినల్ జనరల్ సెక్రటరీ బండ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ జి త్రీ జిఎం సుంకర మధుసూదన్ కు మంగళవారం వినతి పత్రంఅందజేశారు. పోస్టుల వద్ద కూర్చోవడానికి కుర్చీలు, రాత్రి వేళల్లో అవసరమైన లైట్లు, వర్షాకాలంలో తలదాచుకునేందుకు షెల్టర్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పోస్టుల వద్ద సరైన సౌకర్యాలు కల్పించాలని అలాగే ఏప్రిల్ నెలకు సంబంధించిన



జీతాలు ఇప్పటివరకు చెల్లిం చలేదని, వెంటనే బకా యిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.విధుల నిర్వ హణకు అవసరమైన రైన్ కోట్లు, టార్చ్‌లైట్లు, షూస్ తదితర భద్రతా సామగ్రిని అందించాలని కోరారు. డ్యాంప్‌యార్డ్ సమీపంలోని 14, 15 పోస్టుల వద్ద దుర్వాసన అధికంగా వస్తుండటంతో అక్కడ పనిచేసే సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించి, సెక్యూరిటీ గార్డులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్ మబ్బు శంకర్,శ్రీరాముల కుమార్ ఉన్నారు.



అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో మంగళవారం అంగన్వాడి చిన్నారులకు సర్పంచ్ గుడిసె గట్టయ్య అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లకు పిల్లలను పంపించి బాల్యాన్ని రూపుదిద్దుకోవాలని సూచించారు. అంగన్వాడి పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని దీనిని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, అనిల్, రజిత,పద్మ,సంపత్ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ,ఆశ వర్కర్ పొయ్యిల పుష్ప, ఆయాలు సునీత లింగమ్మ గ్రామస్తులు మేకల రాజయ్య వంగల సుధాకర్ తో పాటు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మచ్చుపేట గ్రామానికి వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్



ముత్తారం, ప్రభాతవార్త: మచ్చుపేట గ్రామానికి వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని గ్రామ ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 6న గ్రామంలో గ్రామ సభ జరిగిందని, ఈ గ్రామసభకు గత కొన్ని నెలలుగా మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ బాబు హాజరు కాలేదన్నారు. గ్రామ ఉప సర్పంచ్‌గా గ్రామసభలో పాల్గొన్న తాను ఎంపీడీవో సురేష్‌ను కార్యదర్శి గ్రామసభకు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించగా, గ్రామ సర్పంచ్ నుంచి కార్యదర్శిపై కొన్ని అభ్యంతరాలు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారని, అనంతరం ఈ నెల 7న లక్ష్మణ్ బాబు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి హాజరవుతూ, మచ్చుపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించడం లేదని గ్రామస్థులు తెలియజేస్తున్నారని తెలిపారు. దీంతో ప్రస్తుతం మచ్చుపేట గ్రామ పంచాయతీకి కార్యదర్శి లేకపోవడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఇంటి నిర్మాణ అనుమతులు, కొత్త పింఛన్ల దరఖాస్తులు, విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తులు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన పనులు నిలిచిపోయాయన్నారు. గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మచ్చుపేట గ్రామానికి శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించి, ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నాణ్యత లేని రోడ్డు నిర్మాణం పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:నాణ్యతలేని నిర్మాణాల పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గాజుల పల్లి సర్పంచ్ కారెంగుల సుధాకర్ మంగళవారం మంథని ఆర్డీవో సురేష్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మంథని నుండి ఓడేడు వరకు నిర్మిస్తున్నటువంటి డబుల్ రోడ్డు నిర్మాణం, కల్వర్టులు, వంతెన పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని క్యూరింగ్ చేయడం లేదని ఫిర్యాదులో సర్పంచ్ పేర్కొన్నారు. వెంటనే చర్యలు చేపట్టి విచారం జరపాలని ఆయన కోరారు.



గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల మధ్య గౌడ కులస్తులు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ఆలయ చెట్టు ప్రదక్షిణ చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని, గౌడ సంఘం అధ్యక్షుడు కాసారపు ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ



ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, డైరెక్టర్లు శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, రాజన్న గౌడ్, నరేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జనార్దన్ గౌడ్, నాయకులు అంజయ్య గౌడ్, మహేష్ గౌడ్, శంకరయ్య గౌడ్, నారాయణ గౌడ్, గంగరాజం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన సాహిత్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన పాదం సాహిత్ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. 30-33 కిలోల వెయిట్ కేటగిరీలో పోటీపడిన సాహిత్ పటేల్ అద్భుత ప్రదర్శనతో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచాడు. సాహిత్ పటేల్ జవాన్ పాదం మహేందర్ తనయుడు కావడం విశేషం.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పతకం సాధించిన సాహిత్ పటేల్‌ను జిల్లా క్రీడా అధికారి రవికుమార్, కోచ్ మహేందర్, నవీన్, బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి గువ్వ శ్రీను, బిఆర్ఎస్ నాయకులు పాదం రాజన్న, తిరుపతి, గోవిందుల జలపతి తదితరులు అభినందించారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఈవోగా డి. కిరణ్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వహణాధికారిగా (ఈవో) డి. కిరణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన నూతన ఈవోకు అర్చకులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కార్యనిర్వహణాధికారి వి. అనూష, ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రజనీకాంత్ చార్యులు, మనోజ్ కుమార్ చార్యులు, సిబ్బంది కమలాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల మాజీ అధ్యక్షునికి పరామర్శ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు పర్శ సమ్మయ్య తండ్రి మరణించగా, వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మంగళవారం పరామర్శించారు. ముందుగా మల్లయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట పలువురు నాయకులున్నారు.



శ్రమదానం



పెద్దపల్లి, ప్రభాతవార్త:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు అంకితభావంతో 12 సంవత్సరాల విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, జిల్లా భారతీయ జనతా పార్టీ చేపట్టిన "మన బడి మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండల ప్రగతి నగర్ లోని గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో సామాజిక సేవకులు, బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, విభజిత్ భారత్ కన్వీనర్ శివంగారి సతీష్ శ్రమదానం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా భావం,స్వచ్ఛతపై అవగాహన, సమాజాభివృద్ధి లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజలందరూ తమవంతు సహకారం అందించాలని,విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరుకున్నారు. మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కుర్మ వెంకటకృష్ణ, గుడ్ల సతీష్, మంతెన కృష్ణ, రామగిరి అఖిల్, భూతగడ్డ రాజకుమార్, అజయ్, రాకేష్, బొడ్డుపల్లి కుమార్, రమేష్ దర్గుల, మహేష్, శ్రీనివాస్, సందీప్, మణిదీప్, రాజు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వంగా కలిశారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరి ఖనిలోని ఇల్లందు క్లబ్‌కు వచ్చిన ఆయనను సిపి మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు.

ఈ నెల 19న జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు స్వతంత్రం మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 19 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో మొత్తం 40 ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణతతో బైకు, డ్రైవింగ్ లైసెన్స్ గల అభ్యర్థులు అర్హులని, వయస్సు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు.మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:

రైతులకు యూరియా ఎరువును సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ జూన్ 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు.ప్రస్తుతం పెగడపల్లి మండలంలో 5,623 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని, రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని తమ వివరాలు నమోదు చేసి యూరియాను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చున్నారు. బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా గుర్తించిన ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియాను తీసుకోవాలన్నారు.యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నందున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకే బుకింగ్ చేసుకోవాలని ఏవో సూచించారు. సాంకేతిక సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18001237157 ను సంప్రదించవచ్చని తెలిపారు.

నాలుగేళ్లుగా మూత పడిన పాఠశాలకు మళ్లీ జీవం

-సర్పంచి చొరవతో పునరుద్దించిన పాఠశాల

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజరాంపల్లి గ్రామ పరిధిలోని గిరిజన తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరత కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా మూతపడగా, గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ చొరవతో పాఠశాలను తిరిగి మంగళవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్సులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ విద్య హక్కు ప్రతి చిన్నారికి అందేలా కృషి చేయాలని, పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని సూచించారు. పాఠశాల పునఃప్రారంభం కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ నిజామొద్దిన్, ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, ఎంఈఓ సులోచన, ఆర్ఐ జెమున, డైరెక్టర్ లింగంపెల్లి మహేష్, పంచాయతీ కార్యదర్శి శీలం నరేందర్, వార్డు సభ్యులు ఇస్లావత్ రజిత, శేఖర్ నాయక్, మండల , గ్రామస్థాయి అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

-ఫస్ట్ ఎయిడ్ జిల్లా అధ్యక్షులు మల్లేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా డయేరియా వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఫస్ట్ ఎయిడ్ జిల్లా అధ్యక్షుడు సిరిమల్లె మల్లేశం తెలిపారు. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు సంభవించి డయేరియా వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉందన్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలపై ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు ప్రథమ చికిత్స సేవలు అందుబాటులో ఉంచి, డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే ఓఆర్ఎస్ ప్యాకెట్లతో ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించడం, స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం అవసరమని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవన పనుల పురోగతి పరిశీలన
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవల పట్ల ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని,నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవన పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు అందు బాటులో ఉండాలని పేర్కొన్నారు.అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత,పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే ఆసుపత్రిలో వార్డులు,ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి.. జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహా రావు,జిల్లా ఆసుపత్రి కో ఆర్డినేటర్ రామకృష్ణ,ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్,తహసీల్దార్ నీత, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

21న నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త;

ఈనెల 21న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే నీట్ పరీక్షను భద్రత నడుమ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో విద్య, వైద్య , ఆర్టీసీ, పోలీస్, ఎన్పీడీసీఎల్ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5:15 గంటల వరకు ఉంటుందని.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి పరీక్షకు 15 నిమిషాలు ఎక్కువ సమయం ఉంటుందన్నారు. అభ్యర్థులు పాస్ ఫోటో, గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఆభరణాలు, షూలు ధరించి రావద్దని.. నిబంధనలు విధిగా పాటించాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిర్వహణ, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎన్ పిడిసియల్ అధికారులను, పరీక్ష కేంద్రం వద్ద మందులతో శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందే అధికారులు.. పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఏవైనా



సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి పరీక్ష నిర్వహణను విజయవంతం చేయాలన్నారు. సెంటర్ కో జిల్లా అధికారి నియామకంపరీక్షను పకడ్బందీగా నిర్వహించేలా పరీక్ష కేంద్రానికి అదనంగా ఒక జిల్లా అధికారిని నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే రోజున యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ ఉంటుంది కాబట్టి విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రం, సమాధాన పత్రాలు రవాణాకు ప్రత్యేక బందోబస్తు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ పంకజ్ సింగ్, డీఈఓ ప్రశాంత్, అశోక్ రెడ్డి, ఏసీపీ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయానికి మాస్టర్ ప్లాన్

- ఆలయ అభివృద్ధికి రూ.15 కోట్లు

ఓదెల,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు ఈ ఆలయానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి కోసం రూ.10 కోట్ల ప్రభుత్వ నిధులు కేటాయించగా, ఆలయ ప్రత్యేక నిధుల నుంచి మరో రూ.5 కోట్లను వెచ్చించి మొత్తం రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ధార్మిక భవన్‌లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ఆలయ మాస్టర్ ప్లాన్‌ను సంబంధిత అధికారులు, స్థాపతి వల్లినయాగన్ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు వివరించారు మాస్టర్



ప్లాన్‌లో ఆలయ సౌకర్యాల విస్తరణ, భక్తులకు మెరుగైన వసతులు, ఆలయ పరిసరాల అభివృద్ధి తదితర అంశాలకు ప్రాధాన్యత కల్పించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,, డైరెక్టర్లు శ్రవణ్ కుమార్, సమ్మిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఇతర డైరెక్టర్,ఆలయ ఈవో సదయ్య జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి ప్రధాన అర్చకులు వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నమో ఆంజనేయ నమస్తే.. నమస్తే

-కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల /ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, విద్యార్థులకు వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో అనేకమంది తమ పిల్లలతో స్వామివారి సన్నిధికి తరలివచ్చి ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, స్వామి వారికి శ్రేష్టమైన దినం మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి కొండపైకి చేరిన భక్తులు శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలతో కొండగట్టులో హోరెత్తించారు,ఆలయంలో నమో ఆంజనేయం నమో నమో, వాయుపుత్ర నమో నమో స్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కనుగుణంగా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్తంభించే ప్రమాదం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



మానకొండూర్,ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ఆర్.ఎం.పి పి.ఎం.పి లే భరోసా అని, గ్రామీణ వైద్యులు సేవలు నిలిపివేస్తే ఆరోగ్య వ్యవస్థ స్తంభించే ప్రమాదం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మానకొండూరు మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన పురస్కరించుకొని ఓ ఫంక్షన్ హాల్లో మానకొండూర్ ఆర్ఎంపీ, పీఎంపీలతో కేంద్ర మంత్రి చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.పి పిఎంపీల పై దాడులను అరికట్టాలని, నియోజకవర్గంలో భవన నిర్మాణానికి కృషి చేపట్టాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఆర్ఎంపి, పీఎంపీల సేవలు గొప్పవని, అలాంటి వారిపై దాడులు చేయడం సరికాదన్నారు. గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్తంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశ ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. సమాజంలో అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ సిద్ధాంతమని తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీలతో సమాజానికి మంచి జరుగుతోందే తప్ప నష్టం జరగడం లేదన్నారు. ఆర్ఎంపీలు 10 రోజులు తమ సేవలను నిలిపివేస్తే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోవడం ఖాయం అన్నారు. 10 ఏళ్ల ముందు జన్ ధన్ ఖాతాలను ఓపెన్ చేసి డిజిటిల్ లావా దేవీలను ప్రారంభిస్తే అందరూ హేళన చేశారు. ఇయాళ ఏమైంది? రోడ్డుపై చాయ్ అమ్ముకునే వ్యాపారాలు కూడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లావా దేవీలు జరుపుతున్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదును దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోనే పడుతోంది అని చెప్పారు.12 ఏళ్ల పాలనలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.22 వేల కోట్లకు పైగా నిధులొచ్చాయన్నారు. విద్య, వైద్య, మోలిక సదుపాయాల రంగాలకు పెద్ద ఎత్తున నిధులిస్తున్నట్లు తెలిపారు.మానకొండూరు లో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు సంక్షేమ భవన్ విషయంలో స్థలం చూపిస్తే సంఘ భవన నిర్మాణానికి తప్పకుండా ఆర్థిక సాయం అందిస్తా."అని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ముందుగా మానకొండూర్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, రాపాక ప్రవీణ్, మియాపురం లక్ష్మణాచారి, అంబటి స్వామి,భాష బోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు, ఆర్.ఎం.పి పిఎంపీలు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకే పాలకవర్గం పనిచేస్తుంది సిబ్బంది

కొరత వల్లే చెత్త సేకరణ ప్రైవేటుకు అప్పగింత

50 రూపాయలు చెల్లించేందుకు ప్రజలు సహకరించాలి

సానుకూలంగా సుముఖత వ్యక్తం చేసిన ప్రజలు

కమిటీఐక్య కార్యాచరణ కమిటీ ప్రతిపాదనలు పరిశీలిస్తాం

చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మునిసిపల్ పరిధిలో చెత్త సేకరణకు 50 రూపాయలు ప్రతి ఇంటికి చెల్లించడం పై ఐక్య కార్యచరణ కమిటీ ప్రజల పక్షాన వ్యతిరేకించడంతో మంగళవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఐక్య కార్యచరణ కమిటీ, ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో మున్సిపల్ ఆదాయంపై విమర్శలు రావడంతో చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు మున్సిపల్ కు వచ్చే ఆదాయం వివరాలను తెలియపరిచారు. అలాగే సిబ్బంది వివరాలను కూడా కార్యాచరణ కమిటీ ముందు ఉంచారు. మున్సిపల్ పరిధిలో 48 మంది సిబ్బంది ఉండగా, సానిటేషన్కు 27 మంది సిబ్బంది, వాటర్ కు పదిమంది, కంప్యూటర్ ఆపరేటర్లు ముగ్గురు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఒకరు, నలుగురు బిల్ కలెక్టర్లు, ఇద్దరూ అటెండర్లు, ఒకరు నైట్ వాచ్మెన్, ఎలక్ట్రిసిటీకి ఇద్దరు సిబ్బంది ఉన్నారని కమిషనర్ తెలిపారు. అయితే సిబ్బంది తక్కువగా ఉండటం వల్లే చెత్త సేకరణ సాధ్యం కావడం లేదని కమిషనర్ తెలిపారు. దీనిపై జూనియర్ అసిస్టెంట్ అంజయ్య వివరాలు తెలుపుతూ 14 వార్డులను ఉడవడానికి, డ్రైనేజీ తీయడానికి, గడ్డిని తొలగించడానికి కేవలం నలుగురు మాత్రమే ఉన్నారని, కనీసం ఒక వార్డుకు రావాలంటే నాలుగు రోజులు పడుతుంది అని ఈ పరిస్థితుల్లో మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులలో శుభ్రం చేయలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పైగా ప్రతిరోజు నలుగురి కంటే ఎక్కువ గైర్హాజరవుతున్నారని ఈ పరిస్థితుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. సిబ్బంది కొరతతో వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా పరిశుభ్రత పై తీవ్ర పరిణామాలు ఏర్పడే పరిస్థితి దృష్ట్యా చెత్త సేకరణ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పతో ఇంటికి 50 రూపాయలు మాత్రమే తీసుకోవాలని నిర్ణయించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ సరిత పేర్కొన్నారు. ప్రజలపై భారం వేయాలన్న ఉద్దేశంతో 50 రూపాయలను ప్రతి ఇంటికి చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరగలేదని, ప్రజల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకొని ఎన్నో మార్లు ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తప్పకుండా ఐక్య కార్యచరణ కమిటీ పెద్ద మనసుతో సహకరించాలని చైర్పర్సన్ కోరారు. దీంతో ఐక్య కార్యాచరణ కమిటీ తోపాటు ప్రజలు సానుకూలంగా స్పందించారు. చైర్ పర్సన్ సరిత కార్యాచరణ కమిటీకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, వడ్నూరి అనూష శ్యాం సుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగా కుమార్, ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు గుర్రం ఇంద్రసేనారెడ్డి, కటకం మల్లికార్జున్, ఎన్న మునీందర్, కొమ్ముల రమణారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నాగభూషణం, కొక్కుల రామ్మోహన్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

ధర్మ రావుపేట గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట

గణపురం,జూన్ 16, ప్రభాతవార్త,

గణపురం మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్నా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆటపాటలతో కూడిన విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయిన్పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు పలు అభివృద్ధి పనుల నిమిత్తం 46. 75 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాలను బోయిన్పల్లి మండల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పుల ఊబి నుండి బయటకు తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర ఆదాయంలో సగానికంటే ఎక్కువ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి లోటు రాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలుపరచుతూ, అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనమందరం రుణపడి ఉండాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన పదవీకాలంలో పూర్తిచేసి సమస్యలు లేని చొప్పదండిగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సువిన్ యాదవ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీ లో తాత్కాలిక ఉపాధ్యాయుని పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

స్పెషల్ ఆఫీసర్ సుమలత

చిట్యాల, జూన్ 16 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఖాళీ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన బోధించుటకు దరఖాస్తులు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. పాఠశాలలో తెలుగు, నర్సింగ్ ఇంటర్ (ఎంపీ హెచ్ డబ్ల్యూ) విద్యార్థులకు బోధించుటకు 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి , అర్హతలు ఉన్న మహిళలు ఈనెల 17,18 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

చిట్యాల, జూన్ 16 ప్రభాతవార్త:

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట నలబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ గత మూడు నెలలుగా గౌరవ వేతనాలు అందక దుర్భర జీవితాలు కడుపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నరేందర్ తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా , ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వైద్యులకు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ అంకం కిషోర్, రాజేష్, కోమల, రమణ, శ్రీకాంత్, శశి, రాధా, శారద, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



కిశోర బాలబాలికలను అంగన్ వాడి కేంద్రాలలో చేర్చాలి

సర్పంచ్ కొడారి ఓదెలు

చిట్యాల, జూన్ 16 ప్రభాతవార్త:



కిషోర్ ఆ బాల బాలికలను విధిగా అంగన్ వాడి కేంద్రాలలో చేర్చాలని మండలంలోని కైలాపూర్ సర్పంచ్ కొడాలి ఓదెలు అన్నారు. ఈ మేరకు గ్రామ శివారు శాంతినగర్ లో అమ్మ మాటఅంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. అంగన్ వాడి టీచర్ రజిత ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఓదెలు హాజరై మాట్లాడారు. అంగం వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని కిశోర బాలబాలికలు బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల లక్ష్మీ సదానందం, వాడు సభ్యులు జెట్టి రజిత, గ్రామ మహిళలు, తల్లిదండ్రులు, కిశోర బాల బాలికలు, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా అమ్మ మాట అంగన్ వాడి బాట

కిశోర బాల బాలికలను అంగన్ వాడి కేంద్రాలలో చేర్చాలి

సూపర్వైజర్ సునీత

చిట్యాల, జూన్ 16 ప్రభాతవార్త:



మండలంలో అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ముమ్మరంగా అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని మంగళవారం ఐసిడిఎస్ సూపర్ వైజార్ సునీత ఆధ్వర్యంలో చేపట్టారు. మండలంలోని ఒ డితల, లక్ష్మీ తండా, శాంతినగర్ గ్రామాలలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాలలో భాగంగా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. కిశోర బాల బాలికలను నమోదు చేసుకుని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో చేర్చాలని కోరారు. కేంద్రాలలో చేరే కిషోర బాలు బాలికలకు పౌష్టికాహారంతో పాటు నిత్యం వారి శారీరక, మానసిక ఎదుగుదల లను గమనించడం జరుగుతుందని పేర్కొన్నారు. రక్తహీనత, వ్యాధుల బారిన పడకుండా అంగన్ వాడి కేంద్రాలలో ప్రతినెల వైద్య పరీక్షలు, సాధారణ పరీక్షలు చేయడం జరుగుతుంద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, అంగన్ వాడి ఆయాలు, గ్రామస్తులు, కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవాలి

రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ కార్డెన్ సెర్చ్

రేగొండ జూన్ 16 ప్రభాతవార్త :



జాతీయ లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవాలని ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అపరిచిత వ్యక్తులను ప్రశ్నించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన సమావేశం దాసరి సుధాకర్ మాట్లాడారు. లోక్ అదాలత్ ఈనెల 20వ తారీకు వరకు ఉన్నందున గ్రామంలో చిన్న చిన్న కేసులు పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. తిట్టుకున్నవి, కొట్టుకున్నవి, యాక్సిడెంట్ కేసులు, భూతగాదాలు కోర్టులో ఉన్న కేసులన్నీ పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులందరూ గ్రామ కులాలలో, గ్రామానికి వచ్చే రహదారులను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, గోరి కొత్తపల్లి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి, సెకండ్ ఎస్ఐ హేమ గోవిందరాజ్, కానిస్టేబుళ్లు మహేష్, నరేష్, అరుణ్, పృధ్వీరాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.